



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States







# తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేసిన జిష్ణుదేవ్ వర్మ





**హైదరాబాద్,జూలై 31 (వార్తాప్రభ) :** తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం ప్రమాణం చేశారు.. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇదిలా ఉండగా.. గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. వీరు త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వారు కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆయనకు బీజేపీ నేతృత్వం లోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది..

# పొలిటికల్ బ్రదర్స్..

● పవన్ కల్యాణ్, లోకేశ్ మధ్య రోజురోజుకు పెరుగుతున్న అనుబంధం



**అమరావతి,జూలై 31 (వార్తాప్రభ) :** ఆ ఇద్దరూ సూపర్ బ్రదర్స్.. ఒకటే మాట.. ఒకటే బాట వారి మధ్య భేదాభిప్రాయాలు రాకపోతాయా? అని ఎదురుచూస్తున్నవారికి నిరాశే మిగులుతోంది. రోజురోజుకి వారి మధ్య బంధం బలపడుతోంది. అన్నకు తోడుగా తమ్ముడు తమ్ముడు నిర్ణయాలకు అండగా అన్న ఒకరికొకరు అన్నట్లు సాగుతోంది వారి ప్రయాణం ఆ ఇద్దరి మధ్య అనుబంధం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది . రాజకీయ చదరంగంలో ఎంతో పరిణతితో వ్యవహరిస్తున్న ఆ ఇద్దరు ఎవరూ..? వారి మధ్య అనుబంధం ఎంత ధృడంగా సాగుతోంది?

**సరికొత్త చరిత్రకు నాంది పలుకుతున్న పవన్, లోకేశ్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హెచ్ఆర్‌డీ మంత్రి నారా లోకేశ్ మధ్య పరస్పర సహకారం ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. పవన్ మాట లోకేశ్ బాట అన్నట్లు సాగుతున్న పొలిటికల్ జర్నీ ఆసక్తిరేపుతోంది. వీరిద్దరి పరస్పర సహకారం రోజురోజుకు పెరుగుతున్న అనుబంధం రాజకీయ ప్రత్యర్థులకు నిరాశే మిగుల్చుతోందంటున్నారు. కూటమిలో విభేదాలు రావాలంటే ఈ ఇద్దరి మధ్య అగ్గిరాజేయాలని ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నా . ఇద్దరూ ఎంతో సమన్వయంతో నడుచుకోవడమే కాకుండా.. ఇరు పార్టీల కేడర్‌కు సరైన దిశానిర్దేశం చేస్తూ సరికొత్త చరిత్రకు నాంది పలుకుతున్నట్లు చెబుతున్నారు.

**పవన్‌ను ఓ అన్నలా భావిస్తూ లోకేశ్ అడుగులు..** మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ద్వారా మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కు చాలా ప్రాధాన్యమిస్తున్న సంకేతాలు పంపారంటున్నారు. ఇటీవల జనసేన సమావేశంలో అన్న క్యాంటీన్లలో కొన్నింటికి డొక్కా సీతమ్మ పేరు పెడితే బాగుంటుందని డిప్యూటీ సీఎం పవన్ చేసిన ప్రతిపాదనకు మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. పవన్ తన పార్టీ సమావేశంలో చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకున్న లోకేశ్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ద్వారా పవన్ ఆదర్శాలను తాము ఆచరిస్తామని చెప్పకనే చెప్పారు. ఈ ఒక్క విషయంలోనే కాదు టీడీపీ-జనసేన మధ్య పొత్తు కుదిరిన క్షణం నుంచి పవన్‌తో చక్కని సమన్వయానికి ప్రాధాన్యమిస్తూ . పవన్‌ను ఓ అన్నలా భావిస్తూ అడుగులు వేస్తున్నారు లోకేశ్.

**కుమారుడి కన్నా ప్రభుత్వంలో పవన్‌కే ఎక్కువ ప్రాధాన్యం..** కూటమి నేత, సీఎం చంద్రబాబు సైతం పవన్‌కు ఎంతో గౌరవం ఇస్తున్నట్లు చెబుతున్నారు. తన క్యాబినెట్‌లో రెండో స్థానం ఇవ్వడమే కాకుండా అన్ని విషయాల్లోనూ పవన్‌కు ప్రాధాన్యమిస్తూ తన కుమారుడు కన్నా ప్రభుత్వంలో పవన్ ప్రాధాన్యం ఎక్కువ ఉండేలా చూడటం కూడా పవన్, లోకేశ్ మధ్య అనుబంధాన్ని పెంచుతోందంటున్నారు. గత నెలలో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం తర్వాత రెండో స్థానంలో పవన్, మూడోస్థానంలో లోకేశ్ ప్రమాణం చేశారు. మంత్రిగా లోకేశ్ ప్రమాణస్వీకారం తర్వాత చంద్రబాబు, ఆ తర్వాత పవన్‌కు పాదాభివందనం చేయడం కూడా ఈ ఇద్దరి మధ్య బంధాన్ని బలపడేలా చేసిందంటున్నారు.

**విధి నిర్వహణలో ఇద్దరి మధ్య పోటాపోటీ..** వాస్తవానికి కూటమిలో రెండు పార్టీలు కానీ, ఇద్దరు నేతల మధ్య గాని ఈ స్థాయి సహకారం ఉంటే ఆ బంధం ఎక్కువ కాలం కొనసాగే అవకాశాలు ఉంటాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. పొత్తు కుదిరిన సమయంలో కూడా పవన్ తమ మధ్య పొత్తు 30 ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఇప్పుడు కూటమి నేతలు ఇద్దరూ ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుండటం శుభపరిణామంగా అభివర్ణిస్తున్నారు ఇరు పార్టీల నేతలు. మరోవైపు ఇద్దరు నేతలు తొలిసారి ఎమ్మెల్యేలు అయినప్పటికీ, ఇద్దరూ కీలక శాఖలకు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో ఇద్దరూ పోటాపోటీగా వ్యవహరిస్తూనే ఒకరినొకరు గౌరవించుకోవడం, ఒకరి నిర్ణయాలను ఒకరు అభినందించుకుంటూ ముందుకు సాగుతుండటమే పొలిటికల్ సర్కిల్స్‌లో ఎక్కువ చర్చకు దారితీస్తోంది.

**ఇరు పార్టీల్లోనూ సానుకూల దృక్పథాన్ని పెంచుతున్న లోకేశ్ తీరు..** పవన్, లోకేశ్ మధ్య అనుబంధాన్ని చూస్తున్న వారు సైతం ఆశ్చ ర్యపోతున్నారు. సీఎం కుమారుడిగా, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య దర్శిగా ఉన్న లోకేశ్ కూటమిలో ఇతర పక్షాలకు.. నేతలకు ఇంతలా గౌరవించడం కూడా చక్కని వాతవారణానికి కారణమవుతోందంటు న్నారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ విషయంలో లోకేశ్ తీరు ఇరు పార్టీల్లోనూ సానుకూల దృక్పథాన్ని పెంచుతోందనే టాక్‌కు కారణమవుతోంది.

**పొత్తు ప్రకటన వెలువడిన నాటి నుంచి అనుబంధం..** చంద్రబాబు అరెస్టు సమయంలో టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు జనసేనాని పవన్ ప్రకటించిన నుంచి ఇద్దరి మధ్య అనుబంధం పెనవేసుకుందని చెబుతున్నారు. కష్టకాలంలో అన్నలా అండగా నిలిచిన పవన్‌కు అప్పట్లో కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్ ఆ సంఘటననే స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేస్తున్నారంటున్నారు. అందుకే చంద్రబాబు సైతం పవన్‌కు సముచిత స్థానమే కల్పిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తన ఫొటోతో పాటు పవన్ ఫొటో కూడా ఉండేలా అధికారులకు సూచనలివ్వడాన్ని గుర్తుచేస్తున్నారు.

**రాజకీయ ప్రత్యర్థులకు మింగుడు పడని విధంగా కూటమి పావులు..** మరోవైపు కూటమిలో కీలక భాగస్వామి బీజేపీ కూడా టీడీపీ, జనసేన నిర్ణయాలను స్వాగతిస్తూ తమ సహకారాన్ని అందిస్తోందంటున్నారు. పవన్ సూచన ప్రకారం పథకాలకు విద్యావేత్తల పేర్లు పెట్టడాన్ని బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా అభినందించారు. ఇలా ఒకవైపు పవన్, లోకేశ్ జోడెద్దులా ప్రభుత్వంలో పనిచేస్తుంటే సీఎం చంద్రబాబు, బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా తమ వైపు నుంచి కావాల్సిన సహకారమందిస్తూ కూటమిని మరింత బలోపేతం చేస్తున్నారు. మొత్తానికి రాజకీయ ప్రత్యర్థులకు మింగుడు పడని విధంగా కూటమి పావులు కదుపుతుండటం పవన్, లోకేశ్ మధ్య అనుబంధం ఆసక్తికరంగా సాగుతుండటమే రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# 5 నూతన పాలసీలు రూపకల్పనకు ఆదేశం

- ● 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు ● పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సానుకూల నిర్ణయం
- ● గతంలో ఒప్పందం చేసుకుని వైసీపీ హయాంలో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు
- ● మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపు పై సమీక్ష
- ● పరిశ్రమల శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



**అమరావతి,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా...తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం అన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని...కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం అన్నారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అసవరం ఉందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కూడా ఇతర అవసరాలకు వినియోగించారని సీఎంకు అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసం అంటూ తీసుకున్నారని అధికారులు తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు అసవరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉన్నా...పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 66 శాతం ప్రోత్సాహకాలు చెల్లిస్తే....వైసీపీ ప్రభుత్వంలో 34 శాతం మాత్రమే ఇచ్చారని అధికారులు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు. తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. 2014 -2019 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే....2019 -2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులు నమ్మకం కోల్పోయారని సీఎం అన్నారు. నాడు ఒప్పందం చేసుకుని వైసీపీ ప్రభుత్వ విధానాలతో వెనక్కి వెళ్లిన వారితో మళ్లీ సంప్రదింపులు జరపాలని, అవసరం అయితే తాను కూడా వారితో మాట్లాడుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం అన్నారు. తద్వారా ఏడాది కాలంలో లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాది కల్పించాలని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి...పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సీఎం అదేశించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లోకి నెట్టేసి...నిర్వీర్యం చేసిందని సీఎం అన్నారు.

**5 నూతన పాలసీలు..** వచ్చే 100 రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్ టైల్ పాలసీలు తీసుకురావాలని అన్నారు. అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతారవణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్ గా చెయ్యాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు. అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర అనుమతులు పొందాలని సీఎం అన్నారు. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్స్ ఏర్పాటు చేయాలని..ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్ వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం అన్నారు. అలాగే కృష్ణపట్నం, నక్కపల్లి, ఒర్వకల్లు, కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రెస్ పై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ.60 వేల కోట్లతో ఏర్పాటు అయ్యే ఎన్.టి.పి. సి .గ్రీన్ హైడ్రొజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బిపిసిఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

# సహకార సంఘాల్లో మెక్కినదంతా కక్కిస్తాం

● అవినీతి చేసిన సొమ్మును రికవరీ చేసేందుకు చర్యలు.. ● ఒక్క రోజులో రైతుకు రుణం మంజూరు చేసేలా చర్యలు ● సహకార సంఘాల ద్వారా రూ.38.7 వేల కోట్ల రుణాలు ● ఆప్కాబ్ - డీసీసీబీల రుణ అంచనా ప్రణాళిక ● రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి. ● ప్రతి జిల్లాలో ఆప్కాబ్, డీసీసీబీ బ్రాంచ్ ల ఏర్పాటు ● ఆప్కాబ్ అధికారులకు ఆదేశాలు ● రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కంజరాపు అచ్చెన్నాయుడు.



**శ్రీకాకుళం,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల పరిధిలో అవినీతి, అక్రమాలతో మెక్కినదంతా కక్కిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆప్కాబ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు గారు పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో అనేక చోట్ల నకిలీ ధృవపత్రాలతో రుణాలు, రైతుల పేరుతో అదనపు రుణాలు, అధికారులే బినామీ పేర్లతో రుణాలు పొందిన అంశాలు తన దృష్టికి వచ్చాయని, సహకార వ్యవస్థను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రుణం కోసం రైతులు కాళ్లరిగేలా తిరిగే రోజులు పోవాలని, ఒక్క రోజులో రైతుకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేసి త్వరలో ఆ దిశగా చర్యలు ప్రారంభించాలని సూచించారు. రైతు ఆధార్ కార్డు తో మీ భూమి, ఈసీ, ఈ క్రాప్ అనుసంధానం చేసి రుణాల కోసం వచ్చే రైతులకు అత్యంత వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన సహకార సంఘాలను ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఆప్కాబ్ %-% డీసీసీబీల నుంచి సహకార సంఘాల ద్వారా ఈ ఏడాది రూ.38.7వేల కోట్లు అందించేందుకు అంచనా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రుణాలు మంజూరు చేసే క్రమంలో జాప్యం లేకుండా చూడాలని, రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. వ్యవసాయ పంట రుణాలతో పాటు రైతులకు దీర్ఘకాలిక రుణాలు, రైతుల పిల్లల చదువు నిమిత్తం విద్యా రుణాలు, విదేశీ విద్యా రుణాలు మంజూరు చేసేందుకు ఆప్కాబ్ మరింత వేగం పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో డీసీసీబీ, ఆప్కాబ్ బ్రాంచ్ ల ఏర్పాటుకు కసరత్తు వేగవంతం చేయాలని, అనుమతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తక్షణమే దరఖాస్తు చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా మండలి (ఎస్.హెచ్.జీ) రుణాలు, ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన రుణాలు, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన రుణాలు మంజూరులో ఆప్కాబ్ బ్రాంచ్ లు, డీసీసీబీలు తమ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన రాయితీ రుణాలతో పాటు హామీ లేని రుణాలు (సీ.జీ.టీ.ఎమ్.ఎస్) రుణాలు మంజూరు గురించి ప్రజలకు అవగాహన పెంచి సాధ్యమైనంత ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆప్కాబ్ ఎండీ శ్రీనాధ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ కోణంలో విషం చిమ్ముతున్నారు : రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,జూలై 31 (వార్తాప్రభ) :** సభను కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇచ్చిన సమయాన్ని సభను తప్పుదోవ పట్టించడానికే వినియోగిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పదేళ్లలో మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి. ప్రజలకూ అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు పట్టం కట్టారు. పది నెలలు పూర్తికాని మా పాలనపై కొన్ని వందల ఆరోపణలు చేస్తున్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్టు మీ బినామీలకు ఇచ్చి సూరత్ నుంచి తీసుకువచ్చారా? లేదా చెప్పాలి. సూరత్ నుంచి చీరలు తీసుకువచ్చి పేదలను మోసం చేశారు. ఎయిర్‌పోర్టుకు ఎంఎంటీఎస్‌ను నిర్మిస్తామని కేంద్రం అంటే తిరస్కరించింది కేసీఆర్ ప్రభుత్వం కాదా..?ట్యాంక్‌బండ్‌లోని నీటిని కొబ్బరి నీళ్లు చేస్తానని నేను ఎప్పుడూ చెప్పలేదన్నారు.. రాజకీయ కోణంలో విషం చిమ్మడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏమైనా సూచనలు చేశారా..? వారు మంచి సూచనలు ఇస్తే తప్పకుండా తీసుకుంటాం. రేపు స్కిల్ వర్సిటీని ప్రారంభిస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ నుంచి నేతలు పాల్గొనాలని సీఎం కోరారు.

# వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

● రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య & ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్



**అమరావతి, జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాన్ని రూపొందించనున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల శాఖ అధికారులతో సుదీరంగా చర్చించి రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీసుకురావాల్సిన నూతన పాలసీలపై పలు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారన్నారు. వచ్చే 100 రోజుల్లో దేశంలోనే ఉత్తమమైన నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ మరియు ఇండస్ట్రియల్ క్లస్టర్ పాలసీలను తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను ఆదే శించారన్నారు. వీటికి సంబందించి డ్రాఫ్టు పాలసీలను రానున్న 15 రోజుల్లో రూపొందించి, ఆ డ్రాఫ్టు పాలసీలపై స్టేక్ హెూల్డర్లు అందరితో పూర్తి స్థాయిలో చర్చించి దేశంలోనే ఉత్తమైన పాలసీలను రూపొం దించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అపారమైన వనరులు ఉన్నాయని, వాటికి తోడు రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడే పెద్ద బ్రాండ్ అని, ఆయన మీద ఉన్న అపారమైన విశ్వాసంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఒకే పాయింట్ లో అన్ని అనుమతులు మంజూరు చేసే విధానాన్ని కూడా అమల్లోకి తేనున్నామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉన్న కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో తమ ప్రభుత్వ హయాంలో ఎకరం రూ.8 నుండి 16 లక్షల వంకూ ఉంటే, గత ప్రభుత్వం ఆ ధరను రూ.85 నుండి 90 లక్షల వరకూ పెంచడం జరిగిందన్నారు. ఈ పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి అదేశించారని, అందుకు తగ్గట్టుగా కూడా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఇప్పటికే రాష్ట్రంలో ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్ డ్రగ్ పార్క్, కొప్పర్తి క్లస్టర్లు ఉన్నాయని, వాటికి అదనంగా నూతనంగా మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లను కుప్పం, లేపాక్షి సత్యసాయి జిల్లా, శ్రీకాకుళం జిల్లా మూలపేట, ప్రకాశం జిల్లాలోని దొనకొండ లలో అభివృద్ధి పర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రానున్న రోజుల్లో వాటిని కూడా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. రానున్న ఏడాదిలో రూ.1350 కోట్లతో చిత్తూరు నోడ్ ను అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పిపిపి విధానాన్ని కూడా అమల్లోకి తేనున్నట్లు తెలిపారు.

## వార్తాప్రభ - పంచాంగం

**31-7-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : ఏకాదశి ప.3.56 వరకు
నక్షత్రం : రోహిణి ప.10.13 వరకు
వర్జ్యం : మ. 3.52 - 5.29 వరకు
దుర్ముహూర్తం : ప. 11.44 నుండి 12.35 వరకు
రాహుకాలం : మ. 12.09 - 1.46 వరకు
మంచి సమయం : ప.8.50 నుండి 9.40 వరకు
సూర్యోదయం : 5.44కి
సూర్యాస్తమయం : 6.35కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అధిక పని కారణంగా, కుటుంబ సభ్యులకు సమయం కేటాయించకపోవచ్చు. దీంతో వారు మీపై కోపం పెంచుకోవచ్చు. ఈరోజు మీకు ప్రభుత్వ మద్దతు కూడా లభిస్తోంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఉండొచ్చు.అయితే మీ వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామిని బయటకు తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తారు. వారి కోసం బహుమతిని కొనుగోలు చేయొచ్చు.

**మిథున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో ధైర్యం పెరుగుతుంది. మీ కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది. చాలా రంగాల్లో మీకు అదృష్టం కలిసొస్తుంది. చాలా కాలంగా పెండింగులో ఉన్న పనులలో పురోగతి ఉంటుంది. కానీ ఈరోజు విలువైన వస్తువు దొంగిలించే అవకాశం ఉంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాలను పొందుతారు. మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఒత్తిడిని ఎదుర్కొంటారు. మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే మీ శారీరక నొప్పి పెరుగుతుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో సానుకూల ఫలితాలను పొందుతారు. ఉద్యోగులు ఈరోజు సహోద్యోగులతో కలిసి కార్యాలయంలో పని చేయ డం వల్ల కొంత ఒత్తిడిని అనుభవిస్తారు. అయితే చింతించకండి, సాయంత్రానికి టెన్షన్ ముగుస్తుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మనసులో ఒక ప్రత్యేక విషయం గురించి కొంత గందరగోళం ఉంటుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనుల గురించి కూడా ఆలోచించొచ్చు. మీ సోమరితనాన్ని విడిచిపెట్టినట్లయితే మాత్రమే ఇది సాధ్యమవుతుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చేసే ప్రయత్నాలన్నింట్లో మంచి ఫలితాలొస్తాయి. ఈరోజు నిరుద్యోగులకు ఉపాధి లభించే అవకాశం ఉంది. ఈరోజు మీ ఉద్యోగంలో ఏదైనా వివాదం ఉంటే, మీరు దానిని నివారించి, మీ కోపాన్ని నియంత్రించుకోవడానికి ప్రయత్నించాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆరోగ్య పరంగా మెరుగైన ఫలితాలొస్తాయి. అయితే ఈరోజు మీరు అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలి. ఈరోజు వ్యాపారులు చేసే ప్రయత్నాలు ఈరోజు విజయవంతమవుతాయి. ఈరోజు మీ ఆరోగ్యం మెరుగుపడటం వల్ల మీ మనస్సు కూడా సంతోషంగా ఉంటుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు రహస్య శత్రువుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే వారు మీ వ్యాపారానికి హాని కలిగించొచ్చు. ఉద్యోగులు ఈరోజు ప్రమోషన్ కూడా పొందొచ్చు. మీరు బంధువుల నుంచి మంచి లాభాలను పొందుతారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉపాధి రంగంలో ఉండే వారికి మంచి ఫలితాలొస్తాయి. మీరు ఏదైనా ఆస్తిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది. మీకు అనేక రంగాల్లో అదృష్టం కలిసొస్తుంది. మీ కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు కారణంగా సంతోషంగా ఉంటారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ప్రభుత్వ అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది. సమాజంలో మీ కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. ఆర్థిక పరంగా ఈరోజు కొంత మెరుగుదల ఉంటుంది. అయితే మీ ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అప్పుడే మీకు భవిష్యత్తులో ప్రయోజనాలు కలుగుతాయి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పాత తగాదాలు, సమస్యల నుంచి విముక్తి పొందుతారు. అయితే ఎవరితోనూ వాగ్వాదానికి దిగకండి. మీ మిత్రులతో సంబంధాలలో మాధుర్యం ఉంటుంది. ఈరోజు కొన్ని పనులు పూర్తి చేయడం వల్ల మీ మనసులో ఆనందంగా ఉంటుంది.


పోతిన కుమార్
సెల్ : 6300148993
9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA





Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయాలి

● పి.రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి



**కాకినాడ,జూలై 31 (వార్తాప్రభ) :** ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేసారు. బుధవారం నాడు తన కార్యాలయం నందు ఇన్స్పైర్ నామినేషన్స్ సంబంధించిన గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా నామినేషన్స్ పంపించాలని తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 15 న ముగుస్తుందని తెలియజేశారు. ఈ సంవత్సరం 2024 కి సంబంధించి కొత్త జిల్లాల ప్రాతిపదికన నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాల నుండి 5 నామినేషన్స్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి ఆరవ తరగతి నుండి గరిష్ట పై తరగతి వరకు ఎన్ని తరగతులు ఉంటే అన్ని నామినేషన్స్ సమర్పించాలని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినిల్ మాట్లడుతు ఇన్స్పైర్ మనక్ యాప్ ద్వారా నామినేషన్స్ చాలా సులభంగా సమర్పించవచ్చుని పిలుపునిచ్చారు. మన జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో నామినేషన్ నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ సమర్పించదలచిన వారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణ కనీసం వంద పదాలు కలిగి ఉండాలని, విద్యార్థి ఫోటో ప్రాజెక్ట్ ఫ్లో చార్ట్ వీలైతే వీడియో ఉండాలి. సరైన ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడి కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయబడిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉండేలా చూసుకోవాలి అన్ని వివరాలను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలి లేనిచో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవ్వదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు నాగేశ్వరరావు,జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు,కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి, యు.శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు

## అధికారులు నుండి సూచనలు స్వీకరణ



**అమలాపురం,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల వ్యవస్థ బలోపే తానికై క్షేత్రస్థాయి నుండి సూచనలు సేకరించడం జరుగుతోందని జిల్లా జాయింటు కలెక్టరు టి.నిషాంతి పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశపు హాలు నందు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పౌరసరఫరాల అధికారులు మధ్యాహ్న భోజన పథకం అంగన్వాడీ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ బీసీ సంక్షేమ వసతి గృహ అధికారులు నుండి సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు తమ సూచనలను తెలుపుతూ పోర్టిఫైడ్ స్టీమ్డ్ రైస్ సరఫరా చేస్తే రుచికరంగా పోషక విలువలు ఉండే విధంగా వండి వడ్డిస్తే మంచి ప్రయోజనం ఉంటుందని కావున పోర్టీ ఫైడ్ స్టీమ్డ్ రైస్ తో పాటుగా పప్పు, నూనె ,చోడి పిండి బెల్లం చిరుధాన్యాలు పౌరసరఫరాల శాఖ నుండే డోర్ డెలివరీ చేయాలని తెలిపారు. వంటలు వండే సిబ్బందికి కూడా పోషక విలువలు సమృద్ధిగా అందేలా వివిధ రకాల వంటలను తాజాగా వండి వడ్డించే విధానాలపై నూతన ఓరవడిని అవలంబిం చాలన్నారు. గతంలో మండపేట ప్రాంతంలో స్టీమ్ రైస్ పైలెట్ ప్రాజె క్టుగా సరఫరా చేయడం జరిగిందని ఈ వంటకంపై ఆశించిన ఫలితాలు రావడం జరిగిందన్నారు.గన్నీ ర్మెంట్ విభాగంలో కూడా చెక్పోస్టుల వద్ద డిప్యూటీ తాసి ల్దార్లను నియమించి ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు గైకొనాలని,అక్రమ బియ్యం పై 6ఎ కేసులు పెట్టడంతోపాటు అక్రమ రవాణాకు వినియోగించే వాహనాల డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు వాహన ఆర్సి బుక్కులను రద్దు పరచాలని పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్లు సూచించారు. అవసరమైతే తరచుగా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు కూడా బనాయించాలని సూచించారు. ఐ వి ఆర్ ఎస్ సిస్టం ద్వారా ఫిర్యాదులు వస్తున్నాయని డెలివరీ సిస్టంలో మార్పులు చేయాలని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ద్వారా నిత్యవసరాలు సరఫరా చేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర వుతున్నాయని పూర్వపు డీలర్ వ్యవస్థను పునర్ధరించి అమలయ్యే లా చూడాలన్నా రు. ప్రభుత్వ ఆశయాలకు అను గుణంగా మెనూ ప్రకారం లక్షిత చిన్నారులు, విద్యార్థులకు పోషక విలువలు మెండుగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు ఎండియు వాహనాలలో సీసీ కెమెరాలు నిఘా కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ పౌష్టికాహారం అందించడంలో భాగంగా ఏరకంగా తయారు చేసి తాజాగా వ%శీ%డి వడ్డిస్తే ఎక్కువ మంది పిల్లలు ఇష్టపడి తింటున్నారో ఆయా రీతిలో కార్య క్రమాలు అమ లు చేస్తూ ప్రభుత్వ ఆశయాలను సిద్ధింప చేయాలన్నారు. అదేవిధంగా పౌరసరఫరాల వ్యవస్థ పూర్తిస్థాయిలో సజావుగా సేవలు అందించే దిశగా పలు సూ చనలు చేయాలని ఆమె కోరారు. ఈ సూచనలు అన్నింటిని క్రోడీక రించి ప్రభుత్వానికి నివేదించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ఏ పాపారావు ఆర్డీవో జీ కేశవర్ధన్ రెడ్డి ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ పి జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు డిఇఓ కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చ



**కాకినాడ,జూలై 31 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ,రూరల్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), పంతం నానాజీ బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ భావన ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను నగరపాలక సంస్థ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలూ తమ నియోజకవర్గం పరిధిలోనిపలు అభివృద్ధి అంశాలు,సమస్యలపై కమిషనర్ తో చర్చించారు. వీరి వెంట ఆయా నియోజకవర్గాల నాయకులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది తిష్ట అవినీతి ఆరోపణలపై ఇటీవల ఎమ్మెల్యేకు ఫిర్యాదు

● ఖాళీ చేయచాలంటూ కౌన్సిల్ తీర్మానం





**పెడన,జూలై 31 (వార్తాప్రభ) :** మున్సిపల్ కార్యాలయంలో మెప్మా తిష్ట వేయడం పట్ల కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కార్యాలయం నుంచి వారిని ఖాళీ చేయించాలని కమీషనర్ ను కోరారు. కౌన్సిల్ సమావేశం బుధవారం నాడు చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. మెప్మా సిబ్బంది ఇక్కడ ఉండటం వల్ల ఎవరికీ రేపు లేదని సీనియర్ సభ్యుడు కటకం ప్రసాద్ అన్నారు. ఇటీవల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మెప్మా సిబ్బందిపై పలువురు అవినీతి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై సభ్యుడు జయేష్ మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సిబ్బంది మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? అని కమిషనర్ వెంకటరామయ్యను ప్రశ్నించారు. దీనికి కమిషనర్ సమాధానం చెబుతూ మెప్మా సిబ్బంది పై మున్సిపల్ అధికారులకు ఎలాంటి అధికారం లేదన్నారు. అసలు పురపాలక సంఘానికి వారికి సంబంధమే లేదని వివరణ ఇచ్చారు. మెప్మా సిబ్బంది వల్ల పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు ఖర్చు అవుతుందని కటకం ప్రసాద్ అన్నారు. పైపెచ్చు కౌన్సిల్ కు వారి వల్ల చెడ్డ పేరు వస్తుందని అన్నారు. అలాంటి వారిని ఇక్కడ ఉంచవలసిన అవసరం లేదని వెంటనే బయటకు పంపించి వేయాలని కమిషనర్ ను కోరారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల నేపథ్యంలో పారా మిలిటరీ సిబ్బంది విడిది చేసిన ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచిన కార్మికులకు చెల్లించవలసిన 30 వేల రూపాయలను మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ఇచ్చేందుకు సంబంధించిన అంశం చర్చకు రాగా జనసేన సభ్యురాలు మట్టా శివ పావని వ్యతిరేకించారు. ఈ అంశంపై డీసెంట్ ఇస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ఇదే విషయమై కటకం ప్రసాద్ పావని మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కటకం ప్రయోగించిన మెంటల్ అనే పదం వివాదాస్పదమైంది. ఆ మాట అనడం పట్ల పావని తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ భర్త అయినంత మాత్రాన అన్ని విషయాల్లోనూ జోక్యం చేసుకోవడానికి ఆయన ఎవరు అంటూ మండిపడ్డారు.మరో సభ్యుడు జయేష్ మాట్లాడుతూ ఆయా వార్డులోని సభ్యులకు కనీస సమాచారం లేకుండా అధికారులు నిర్ణయాలు చూసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం ఏ కమిషనర్ వెంకటరామయ్య బదులిస్తూ ఇలాంటి సంఘటనలు ఇకపై జరగని జరిగిన దానికి క్షమాపణలు చెప్పారు. సభ్యుడు గరికముక్కు చంద్రబాబు మాట్లాడుతూ చేపల చెరువులకు నిర్వహించే పాటలకు స్పందన లేకపోవడం వల్ల పురపాలక సంఘానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇందుకోసం కమిటీ ఏర్పాటు చేసి చెరువులను బాగు చేయించవలసిన అవసరం ఉందని కటకం ప్రసాద్ చెప్పారు. ప్రణాభివృద్ధికి మంజూరయిన 21 లక్షల రూపాయలతో పారిశుధ్య నిర్వహణకు మరిన్ని మెరుగైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో సభ్యులు బళ్ళ గంగయ్య పిచిక సతీష్ బాబు మెట్ల గోపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ జీజీహెచ్ న్యూరాలజీ విభాగంలో "సూపర్ రిఫ్రాక్టరీ ఎపిలెప్సీ" అరుదైన వైద్యం



**కాకినాడ,జూలై 31 (వార్తాప్రభ) :** అంతర్వేది బుట్టాయిగూడెంకు చెందిన ఒక రోగి జ్వరం బారిన పడి ఫిట్స్ రావడంతో రాజమండ్రి కార్పొరేట్ ఆసుపత్రిలో చేరిపించిన్నారు.అక్కడ ఫిట్స్ తగ్గకపోవడంతో వెంటిలేటర్ అమర్చి లక్షలు ఖర్చు పెట్టి వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి పర్యవేక్షణలో, న్యూరాలజీ విభాగంలో చేర్చి న్యూరాలజీ అసోసియేట్ , ఇంచార్జి హెచ్ వో డి డా.ఎస్. ఎమ్.షరీఫ్, డా.రవి తేజ సిబ్బంది జబ్బు నిర్ధారించి పోస్టు వైరల్ సూపర్ రిఫ్రెక్టరీ స్టాటస్ ఎఫిలెప్సీగా గుర్తుంచి ఖరీదైన ఐవిఐజి వైద్యం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ సహకారంతో అందించారు.రోగి ఒక వారంలో వెంటిలేటర్ నుండి చక్కగా కోలుకొని డిశ్చార్జి అయ్యింది.రోగి తల్లిదండ్రులు సూపరింటెండెంట్ కి న్యూరాలజీ విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఐసిసియులో అనస్థిషియా సిబ్బంది వెంటిలేటర్ కేర్ చక్కగా తీసుకొంటున్నారు. అందరు వైద్యులు సమన్వయంతో పని చేసి రోగికి ప్రాణం పోశారు.

## పీత దుర్గ సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ,జూలై 31 (వార్తాప్రభ) :** కాకినాడ కల్పన సెంటర్ లో 20వ తేదిన జరిగిన ఘోర కారు ప్రమాదంలో మరణించిన పేర్రాజు పేటకు చెందిన పీత దుర్గ సతీష్ ( 32)మరణించిన విషయం తెలిసిలిందే. సిటీ ఎమ్మెల్యే కొండబాబు ఆ కుటుంబ సభ్యుల ను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటనని హామీ ఇచ్చారు.మృతునికి భార్య, వృద్ధాప్యంలో ఉన్న తండ్రి ,తల్లి, చెల్లి ఉన్నారని ఒక సంవత్సరం వయసు కలిగి బాబు ఉన్నాడని వారంతా ఇప్పుడు దిక్కులేని వారు అయ్యారని స్థానిక పెద్దలు తెలిపారు. ఆ కుటుంబాన్ని చూసిన కొండబాబు చలించి పోయారు.ఎంతో భవిష్యత్ ఉన్న చిన్న వయసులోనే ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరం, ఈలాంటి కష్టం ఏ ఒక్క కుటుంబాని కలగకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు,సీనియర్ జర్నలిస్టు జనసేన చినబాబు మాట్లాడుతూ సతీష్ చిన్న హొటల్ నడుపుతూ తమ కుటుంబాన్ని చూచుకొనే వాడని అతని మరణంతో ఆ కుటుంబం మొత్తం అన్యాయం అయిపోయిందని,ఆ కుటుంబానికి దేవుడు తోడుగా ఉండాలని కోరుకుంటూ తన వంతు కనీస బాధ్యతగా ఆ కుటుంబానికి రూ5వేలు అందజేశారు.అలాగే జిల్లా శెట్టిబలిజ అధ్యక్షుడు చొల్లంగి వేణు గోపాల్ రూ.10,వేలు,కాకినాడ సిటీ శెట్టిబలిజ అధ్యక్షుడు చొల్లంగి వీరబాబు రూ.10 వేలు,బత్తుల భవాని రూ.5 వేలు ఆ కుటుంబానికి తమ వంతుగా సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన,బీజేపీ నాయకులు వల్లెపు సౌజన్య,దేవు విజయలక్ష్మి,భవాని తదితరులు పాల్గొన్నారు.



**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన అసిస్టెంట్ కమిషనర్ గా మురమళ్ళ దేవస్థానం గ్రేడ్ -1 కార్యనిర్వహనాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ నియమితులయ్యారు దేవాదాయ శాఖ కమీషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.**

-కోనసీమ జిల్లా,జూలై 31 (వార్తాప్రభ) :

## నాడు మోసపోయాం..

● ఒక కార్యకర్త ఆవేదన



**విస్సన్నపేట,జూలై 31 (వార్తాప్రభ) :** తాము నమ్ముకున్న పార్టీ కొరకు సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తాను అభిమానించే పార్టీకి సేవ చేసే లక్ష్యంగా ఫోర్ వీలర్ ను గత ప్రభుత్వం లో ఫైనాన్స్ ద్వారా కొనుక్కున్నట్లు రాజ కీయ పార్టీ అభిమాని తెలియజేశారు. ఫోర్ వీలర్ ఉన్న కారణంగా తన రేషన్ కార్డు రద్దు అయిందని తనకు రావలసిన రాయితీలు అర్హత ఉండి కూడా గత ప్రభుత్వంలో ఏది పొందలేకపోయానని చెప్పారు. తమలాంటివారు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది తాము అభిమానించే రాజకీయ పార్టీ అధినేత అధికార పగ్గాలు చేపట్టాలనే లక్ష్యంతో ఐదు సంవత్సరాలు ఎదురు చూసామని ప్రస్తుత మనందరి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు తీయని వార్త చెప్పారని ఫోర్ వీలర్ ఉన్న 300 యూనిట్లు విద్యుత్తు ఖర్చు అవుతున్న కూడా ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే విధంగా పథక రచన చేసేందుకు ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. రైతు రుణమాఫీ పొందేందుకు తెల్ల కార్డు ఉండాలని అధికారులు చెపుతున్నారని నూతన కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయాలు మీసేవ కేంద్రాలలో సైట్ ఓపెన్ కావడం లేదని చెప్పుతున్నారని రేషన్ కార్డు పొందేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తే నాలాంటి మోసపోయిన వారందరికీ లబ్ధి చేకూరుతుందని అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పడం జరిగింది.

# పేదలకు, అభాగ్యులకు నిరంతరం కేవలం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి

■ శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 55 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 18,00,000/- పద్దెనిమిది లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని,ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి,నాయినేనీ చంద్రకాంత్ రావు,జనార్దన్ రెడ్డి,మంత్రిప్రగడ సత్యనారాయణ,పోతుల రాజేందర్,గుమ్మడి శ్రీనివాస్,పితాని శ్రీనివాస్,అనిల్ కావూరి,దుర్గారావు, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆగస్టు 28 వ తేదీని నిర్ణయించిన ఆలయ కమిటీ సభ్యులు



**జవహర్ నగర్,జూలై,31:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లీ ఆలయ నిర్మాణ కార్యక్రమం లో భాగంగా పంతులు విచ్చేసి విగ్రహ ప్రతిష్ట కొరకు తేదీలు ఆగష్టు 28, అక్టోబర్ 16, తెలియచేయగా కమిటీ మేంబర్స్ అందరూ చర్చించి ఆగస్టు 28వ తేదీని నిర్ణయించడం జరిగింది మరియు ప్రతిష్ట కార్యక్రమం భారీ ఎత్తున చేయాలనీ నిశ్చాయించారు అలాగే ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సతీష్ కుమార్, మరియు సాంబయ్య గౌడ్, మాట్లాడుతూ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని అలాగే ప్రతి ఒక్కరు తమ వంతుగా గుడి నిర్మాణంలో భాగస్వామ్యులై పాలుపంచుకోవాలని ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సాంబయ్య గౌడ్, స్థానిక కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్,(గౌరవ అధ్యక్షులు), కార్యదర్శి ప్రతాప్ సారి కోశాధికారి లక్ష్మణ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ సుశీల బాబు అడ్వైజర్ శ్రీనివాస్,దున్నపోతుల యాదగిరి,సంపత్ యాదవ్,భాను కృష్ణ,రాధా కృష్ణ,ప్రసాద్,శ్రీకాంత్,లక్ష్మి యాదవ్, ప్రభావతి, విజయ,సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై డి..సి.పి. భాస్కర్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణలతో కలిసి జిల్లా అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులు, సి.ఐ.లు, ఎస్.ఐ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల స్థాయిలో ప్రహరీ క్లబ్స్ ప్రారంభించడం జరిగిందని, ఈ క్లబ్స్‌లో అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యక్షులుగా ఉపాధ్యాయులు, సభ్యులుగా తరగతికి ఇద్దరు విద్యార్థులు, ప్రతినిధులుగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఒక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఉంటారని, మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల నోటీస్ బోర్డులో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు తెలియజేసేలా వివరాలు ప్రదర్శించాలని, ఒక ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల వ్యాసార్థంలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలు జరుగకుండా పర్యవేక్షించాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే 77, 78 యాక్టు ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల నిర్వహణ, అవగాహన శిబిరాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని నిర్వహించాలని తెలిపారు. వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య పథకం క్రింద ప్రత్యేక నంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరోగ్య సంబంధిత అంశాలపై సందేహాలు, సేవల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 'హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ, వరంగల్‌లో ఎం.జి. హెచ్. ఆసుపత్రులలో డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్‌లు ఉన్నాయని, వైద్య సేవలు కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ.కె.పి. వారు నిర్వహించే సమావేశాలలో పోలీసు శాఖ వారిని భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

# మానవ మనుగడకై "ఈచ్ వన్ ప్లాంట్ వన్"!!

■ మొక్కల పెంపు ద్వారానే కాలుష్య రహిత పర్యావరణం ■ ప్రతి ఒక్కరు వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటండి ■ ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 31 (వార్తాప్రభ ప్రతినిధి)**మానవ మనుగడకై "ఈచ్ వన్ ప్లాంట్ వన్" ట్రీ అని పిలుపునిచ్చారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి హాజరై మొక్కను నాటారు. అనంతరం సిపి మీడియాతో మాట్లాడుతూ..... మొక్కల పెంపు ద్వారానే కాలుష్య రహిత పర్యావరణం సాధ్యమని తెలిపారు. రాబోవు తరాలకు ఆహ్లాదకరమైన, కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ఇప్పటినుండి సన్నాహాలు మొదలు పెట్టాలని, ఆ కార్యక్రమంలో



భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అని తెలిపారు. ప్రాణవాయువు ఆక్సిజన్ అందించే మొక్కల పెంపు పట్ల ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమం ప్రశంసనీయమని అభినందించారు. ఈ వనమహోత్సవం కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి సిపి బహుమతులను అందించారు. మన మహోత్సవం కార్యక్రమంలో డిసిపి అడ్మిన్, రామగుండం నగరపాలక కమిషనర్, పలువురు ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కందుల సంధ్యారాణి కన్నెర్ర!!

■ పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన మహిళా నేత ■ కార్మికుల శ్రేయస్సుకై ఈఎస్ఐ ఆసుపత్రి 100% అవసరం ■ స్థల కేటాయింపులో వెనుకడుగు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ■ కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 31 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వంపై కందుల సంధ్యారాణి కన్నెర్ర చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించినారు బిజెపి మహిళా నేత. 2018 సంవత్సరంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సుకై, అనారోగ్య సమస్యల పరిష్కారానికై ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేసినప్పటికి... నేటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఎందుకు కేటాయించ లేదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్థల కేటాయింపు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...... ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్. తదితర కంపెనీలలో పని చేసే కార్మికుల కోసం, కార్మికుల శ్రేయస్సుకై ఈఎస్ఐ ఆసుపత్రి 100% అవసరం అని తెలిపారు. స్థల కేటాయింపు విషయంలో ఎందుకు కాలాయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే నిద్రమత్తు వీడి శాసనసభలో స్థల కేటాయింపు విషయం ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బిజెపి నాయకులు హనుమంత్ గౌడ్, ధర్మపురి, రమేష్, భూమయ్య, స్వామి, శ్రీనివాస్, నరహరి, సంజీవ్, కృష్ణ, సత్యనారాయణ, ఓదెలు, విశాల్, శ్రీనివాస్, సుమంత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డివో అవకతవకలకు పాల్పడ్డాడని బాధితుల ఆరోపణ

■ ఇచ్చిన మాట ఒకటి... చేసిన పని మరొకటి ■ తొర్రూర్ ఆర్డీవో నిర్వాహకం

■ లబోదిబోమ్మంటున్న భాధితులు




**తొర్రూరు :జులై 31 (వార్తా ప్రభ)** కారుణ్య నియామకాల పేరుతో వారసత్వ బంధాలకు త్రిలోదకాలు ఇచ్చి వారిని మోసం చేశాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులు ఆర్డిఓ ని వివరణ కోరగా మీడియా ప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం గమనర్హం. బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామం మరియు పత్తేపురం గ్రామంలో తాతల తండ్రుల నాటినుండి వారసత్వంగా వస్తున్న విఆర్ఏల నియామకాలు ఒక వ్యక్తికే పట్టాదారు పేరుతో పర్మినెంట్ చేసి వారసత్వంగా ఉన్న మిగతా వారికి అన్యాయం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వారసత్వంగా వాటాల వారీగా ఉండేదని వారు చెప్పుకొచ్చారు. గత కొద్ది రోజుల క్రితం 9- 8-2023 ఉదయం 10: 30 నిమిషాలకు వీఆర్ఏ నియమాకాలలో వారసుల మధ్య అభ్యంతరాలు ఉన్నవారు విచారణకు హాజరుకావాలని ఆర్డిఓ కార్యాలయం నుండి నోటీసు జారీ చేసినప్పటికీ వారసులమైన మేము ఆర్డీవో ముందు హాజరై మాకు ఉన్న అభ్యంతరాలు వ్యక్తం చేస్తే మీ ఉన్న వి అర్ ఏ ఉద్యోగం పోతుందని బెదిరించి ఒక వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేసుకుని మళ్లీ మీరు యధావిధిగా పని చేసుకోవచ్చని ఆర్డిఓ మమ్మల్ని మభ్యపెట్టి సంవత్సరం గడుస్తున్నా కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి నెలసరి జీతాన్ని వాడుకుంటూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఆర్డిఓను కలిసి మా గోడు వెళ్ళబుచుకుంటే నాకు ఎలాంటి సంబంధం లేదంటూ ఎమ్మార్వో కే తెలుసు అంటూ సమాధానం చెబుతూ, మా విషయాన్ని పక్కదారి పట్టిస్తూ మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని బాధితులు చెప్పుకోవడం విశేషం. కారుణ్య నియమాకల పేరుతో మా వారసుల మధ్య అభ్యంతరాలను పరిష్కరించకుండా ఆర్డిఓ ఏకపక్ష ధోరణితో ఒకే వ్యక్తినీ క్రమబార్ధికరించి మాకు అన్యాయం చేసిన ఆర్డీవో పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి వీఆర్ఏల క్రమబద్ధీకరణలో అవకతోకలకు పాల్పడ్డ ఆర్డీవో పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**ఆర్డిఓ ని కలిసిన గూర్తురు పత్తేపురం గ్రామాల బాధితులు** షేక్ షరీఫ్, చేట్టబోయిన రామచంద్రు, సంతోష్, వెంకటయ్య, సంపత్, నిజాం, హుస్సేన్, జాని, సైదా, మోహినుద్దీన్, ఖాసిం లు ఉన్నారు.

# కె.పి.హెచ్.బి.లో తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ గా మెట్టు సాయి కుమార్ పర్యటన



**కూకట్ పల్లి,జులై 31(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ ను సందర్శించారు. కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఫిష్ మార్కెట్ లోపల తిరుగుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బయట వారు కొంత మంది డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసిందని, ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని, ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారికి శిక్షపడేలా చేస్తామని అన్నారు. అక్కడ ఉన్న వారితో మాట్లాడి వారం రోజుల్లో న్యాయబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంజీవరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ఫిషర్మెన్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ ఆకుల నరేందర్,కృష్ణ రాజ్ పుత్,మేకల మేకల్, దిండి అరవింద్ రెడ్డి, రేష్మ, సంధ్యారాణి, రజిత, గంధం రాజు, శివ చౌదరి, మల్లీ, రాజు ముదిరాజు, లుంగీ రాజు, కిట్టు, వనజ, యమునా ,మనీ ,ఫణింద్ర కుమార్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ధూమ్ ధామ్ కళాకారిని దబ్బేట పుష్పలతకు పదవి!!

తెలంగాణ కళావేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకం



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 31 (వార్తాప్రభ ప్రతినిధి)** ధూమ్ ధామ్ కళాకారిని దబ్బేట పుష్పలతకు పదవి బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసి ఉత్తర్వు పత్రాలను అందించారు ఆ సంస్థ అధ్యక్షులు కిరణ్ కుమార్. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిన కళాకారిని పుష్పలతకి పదవి రావడం పట్ల పెంచికల్ పేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాలు ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన బి.ఎన్.బి.వై. ట్రస్ట్ చైర్మన్ వీరు యాదవ్.



**కూకట్ పల్లి, జులై 31(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ లో నివసించే పేద కుటుంబానికి చెందిన యువకుడు కారు ప్రమాదంలో ఒక కాలు విరిగిందని, ఈ మేరకు విరిగిన కాలుకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలిపారు.దాని వలన బి ఎన్ బి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేసినట్లు బి ఎన్ బి వై ట్రస్ట్ చైర్మన్ బి ఎన్ వీరు యాదవ్ అతనినీ పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు.

## ఓసి సంఘం మేడ్చల్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షురాలుగా హన్సిక రెడ్డి



**కూకట్ పల్లి, జూలై 31 (వార్తా ప్రభ):**హైదరాబాదులోని ఓసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి నివాసంలో ఓసి సంఘం సమావేశం జరిగినది. బుధవారం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఓసి సంఘంలోని అనుబంధ విభాగమైన విద్యార్థి విభాగానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా హాన్సిక రెడ్డి ని నియమించి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కందనూరు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశంలోని ప్రతి కుటుంబానికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన భారత ప్రధాని మోడీ కి దేశంలో అగ్రవర్ణ పేదలు అందరూ కృతజ్ఞతగా ఉండాలని కోరారు. సమావేశంలో విద్యార్థి విభాగం అధ్యక్షురాలు హన్సిక రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వెలువడే ప్రతి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లో ఓసి అభ్యర్థులకు దరఖాస్తు రుసుం లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని అదేవిధంగా ఓసీలకు ఐదు సంవత్సరాలు వయోపరిమితి తగ్గించాలని ఆమె తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి ఓసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ, కె. వి సురేష్ కుమార్ రాయలసీమ ఐటీ విభాగం అధ్యక్షుడు, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల ముందస్తు అరెస్టు

**మల్కాజిగిరి :జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సందర్భంగా డివిజన్ లోని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షురాలు ఉమ మహేశ్వరిని , జిల్లా కో కన్వీనర్ ప్రసన్న , జిల్లా నాయకులు జ్యోతి ని ముందస్తు అరెస్టు చేసిన నేరేడ్మెట్ పోలీసు వారికి సంఘీభావంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జేవియన్ మంగేష్ కుమార్, జిల్లా కోశాధికారి ఓబీసీ మోర్చా నీలం శ్రీనివాస్, 137 డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ గుప్తా, గోపాల్, శ్రీకాంత్ యాదవ్ పోలీస్ స్టేషన్ కి వచ్చారు.



# ఎడిటోరియల్

## కేరళకు శాపంగా మారిన 2 నెలలు.. పెను విపత్తులన్నీ అప్పుడే!

దేవుళ్లు.. దేవతలు నడయాడే భూమిగా కేరళకు పేరు. మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా ఉంటుంది కేరళ. ఈ రాష్ట్ర ప్రజల జీవన విధానం కాస్త కొత్తగా ఉంటుంది. పేరుకు దక్షిణాది రాష్ట్రాల్లో ఒకటైనప్పటికీ.. వీరు ఎక్కువగా ప్రక్రతి ఒడిలో జీవిస్తుంటారు. చుట్టూ పచ్చని వాతావరణంలో ప్రశాంత జీవనం సాగించే వీరికి.. ఏడాదిలో రెండు నెలలు మాత్రం కాళరాత్రుల్ని తలపించే పరిణామాలు చోటు చేసుకుంటూ ఉంటాయి.రెండు తెలుగు రాష్ట్రాల వారికి కేరళ వెళితే దిక్కు తోచని పరిస్థితి. కారణం.. రాత్రి జీవితం చాలా తక్కువగా ఉండటమే. సాయంత్రం ఏడు దాటితే కేరళలోని చాలా ప్రాంతాల్లోని రోడ్లపై జనాలు కనిపించరు. పట్టణాల్లో మాత్రమే కాదు.. రాష్ట్ర రాజధాని నగరంలోనూ ఇలాంటి పరిస్థితే కనిపిస్తుంది. నేచర్ కు దగ్గరగా జీవించే కేరళీయులకు ఏడాదిలో జులై.. ఆగస్టు మాసాలు చీకటి మాసాలుగా చెబుతారు. ఎందుకంటే.. ఆ రాష్ట్రంలో చోటుచేసుకున్న పెను విపత్తులన్నీ కూడా ఈ రెండు నెలల్లోనే చోటు చేసుకోవటం దీనికి కారణం.

తాజాగా కొండ చరియలు విరిగిపడిన ఉదంతంలో 151 (బుధవారం ఉదయం 8 గంటల నాటికి) మంది ప్రాణాలు కోల్పోతే.. మరో 128 మందికి గాయాలు అయ్యాయి. వందలాది మంది ఆచూకీ లభ్యం కావట్లేదు. వీరి కోసం వెతుకులాట భారీ ఎత్తున సాగుతోంది. ఓవైపు భారీ వర్షం మరోవైపు కొండ రాళ్లు విరుచుకుపడిన విషాదంలో వందల మంది బురదలో కూలుకుపోయారు. మొత్తంగా పెను విషాదం కేరళను కమ్మేసింది. జులై.. ఆగస్టు ప్రాంతాల్లో ఈ రాష్ట్రంలో కురిసే వానలు.. విరుచుకుపడే వరదలతో పలు విషాద ఉదంతాలు చోటుచేసుకోవటంతో... ఈ రెండు నెలల్లో అక్కడి ప్రజలు టెన్షన్ తో ఉంటారు. ఏ రోజు ఏ ముప్పు మీద పడుతుందన్నట్లుగా పరిస్థితి ఉంటుంది.2020 ఆగస్టు 6న ఇడుక్కి జిల్లాలోని పెట్టిముడిలో ఇదే తరహాలోభారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి 70 మంది ప్రాణాలు కోల్పోయారు. 2019ఆగస్టులో మలప్పురం.. వయనాడ్.. కోళికోడ్ జిల్లాల్లోని పలుప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడిన ఉదంతాల్లో 76 మంది చనిపోయారు. వారిలో పదహారు మంది డెడ్ బాడీలు నేటికి లభించలేదు. 2021 ఇడుక్కి జిల్లాలో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడి.. 21 మంది మరణించారు. 2018 ఆగస్టులో కేరళను తీవ్ర విషాదంలో ముంచెత్తిన వరదల్లో ఏకండా 483 మంది మరణించటం.. దీనిపై కొంతకాలం క్రితం సినిమాగా రావటం తెలిసిందే. కేరళ వరద తీవ్రతను కళ్లకు కట్టినట్లుగా చూపిన ఈ సినిమా ఎందరినో కదిలించేసింది.2018లో సాధారణ వర్షపాతం కంటే 23 శాతం ఎక్కువగా ఉండటంతో రిజర్వాయర్లన్నీ నిండిపోయాయి. దీంతో కేరళలోని 54 డ్యాముల్లో 34 డ్యాములను తెరిచి నీటిని వదిలేశారు. ఒకేసారి అన్ని డ్యాములను తెరవటం ఆ రాష్ట్ర చరిత్రలో అదే మొదటిసారి. ఆ సమయంలో కేరళలోని దాదాపు 5వేల చిన్న.. పెద్ద కొండచరియలు విరిగిపడినట్లు ఒక అంచనా. అడవుల నిర్మూలన.. పర్యావరణ మార్పులు.. పెరుగుతున్న భూతాపం.. అరేబియా ఉపరితల జలాలు వేడెక్కిన కారణంగానే 2018.. ఆ తర్వాత సంవత్సరాల్లో కేరళలో విపత్తులు ఎక్కువగా విరుచుకుపడినట్లుగా చెబుతారు.కేరళలోని మొత్తం 14 జిల్లాల్లో ఒక్క అలప్పుజ జిల్లా తప్పించి మిగిలిన 13 జిల్లాలూ వరదలు..కొండచరియలు విరిగి పడే ముప్పును ఎదుర్కొంటున్నవే కావటం గమనార్హం. భారీగా కొండ చరియలు విరిగిపడటానికి భారీ వర్షాలు కారణంగా చెబుతున్నారు. దీనికి కారణం ఏమిటన్న దానిపై నిపుణుల వాదన ప్రకారం.. అరేబియా సముద్రం వేడెక్కుతుండటంతో కేరళలోని పలు ప్రాంతాల్లో డీప్ క్లౌడ్ సిస్టమ్స్ ఏర్పడి అతిభారీవర్షాలు కురుస్తున్నాయని చెబుతున్నారు. మొత్తంగా మనిషి చేసే తప్పులకు.. మరో మనిషికి తిప్పలు తప్పట్లేదు.

దేవీ ఉపాసకురాలు శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా ఆధ్వర్యంలో

## బెజవాడ కనకదుర్గమ్మ కి ఆషాఢ సారె సమర్పణ





**విజయవాడ పశ్చిమ జూలై 31 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆషాడ మాసం సందర్భంగా సంప్రదాయం ప్రకారం ఆషాడ సారె సమర్పణ కార్యక్రమం బుధవారం దేవీ ఉపాసకురాలు శ్రీ శ్రీ శ్రీ తమ్మిన రవీనా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు కోలాటాలు ఆడుతూ లయ బద్ధంగా నృత్యాలు చేస్తూ ముందుకు సాగగా నిండు ముత్తైదువులు, యువతులు బెజవాడ కనకదుర్గమ్మ సారె సమర్పణ వేడుకలానిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ లో వున్న శ్రీ శ్రీ శ్రీ గంగా దుర్గా మారెమ్మ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ఉపాసకురాలు తమ్మిన రవీనా భక్త బృందం లయబద్దంగా ముందుకు కదలగా కన్నులపండుగగా అమ్మవారి ఆషాఢ సారె పుర వీధుల్లో ముందుకు సాగింది. మహిళలుకోలాటం, కేరళ వాయిద్యాలు, గరడి సేవ, డప్పులు మధ్య సాగిన ఎ ఈ కార్యక్రమంలో పలు రకాల స్వీట్స్, పండ్లు, అరటిపండ్లు,తమలపాకులు, సంప్రదాయ పిండి వంటలు, పట్టు చీరలు తీసుకునిపవిత్ర ఆషాఢ చీర ముందుకు సాగింది.గణాచారుల సభ్యులు నృత్యాలతో చిట్టినగర్ కందలు మార్కెట్ నుండి బయలుదేరిన ఈ ఆషాఢ సారె చిట్టినగర్, వాగు సెంటర్, శ్రీనివాస్ మహల్, కొత్తపేట నెహ్రూ సెంటర్, బ్రాహ్మణ వీధి, మీదుగా రథంసెంటర్ నుండి ఇంద్రకీలాద్రిపై కి చేరుకొన్నారు. అక్కడ ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా దేవీ ఉపాసకురాలు శ్రీ శ్రీశ్రీ తమ్మిన రవీనా మాట్లాడుతూ..నగర ప్రజలు, రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రజలు, అన్ని రకాల జీవరాసులు సుఖ సంతోషాలువిలసిల్లాలని అమ్మవారిని వెడుకొన్నట్టు తెలిపారు.

## సత్యనారాయణ మృతి దైవ జనులకు తీరని లోటు.

■ మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు!!!



**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం బెరాకా సంస్థల వ్యవస్థాపకుల సత్యనారాయణ మరణం విశ్వాసులకు, బందరు ప్రజలకు తీరని లోటు అని మచిలీపట్నం మాజి పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. బ్రదర్ సత్యనారాయణ భౌతికకాయానికి నివాళు లర్పించి శోకంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారుడు కిరణ్ పాల్ కు ధైర్యం చెప్పారు. నగరంలో ఉన్న ప్రముఖులు కిరణ్ పాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గురువారం ఉదయం జరిగే అంతిమయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. కడసారి చూపుకు పరిచర్యకులు, పాస్టర్లు, విశ్వాసులు కుటుంబ సభ్యులతో తరలి రావడం చూసి సత్యనారాయణ చేసిన దైవ సేవ చాలా గొప్పదని కీర్తించారు కొనకళ్ళ.బ్రదర్ సత్యనారాయణకు నివాళు లర్పించిన వారిలో జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ సభ్యులు బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ళ జగన్నాధ రావు, జనసేన పార్టీ నాయకులు గద్దం రాజు, మాదివాడ రాము, క్రి మహేష్, పాల సురేష్ ,స్వామి తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్!!!



**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాము జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ బుధవారం తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరచిన గోదాము వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీ, గోదాముకు వేయబడిన తాళాలు, వాటి సీళ్లు కలెక్టర్ పరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా ఈరోజు కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టరేట్ సమన్వయ విభాగం డిటి శ్యామ్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## మచిలీపట్నం బీచ్ కి మహర్దశ

■ ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు ■ దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తాం ■ గనులు, భూగర్భ వనరులు అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరుకు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు %డ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్ తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్ లో అనేక అభివృద్ధి పనులు చేశామని, తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పనుల్ని పడకేయించారని మండిపడ్డారు. అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పనుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు 5 లక్షల బాండ్లు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి జూలై 31 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మండలం పునుగోడు గ్రామంలో ఇటీవల కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన ముగ్గురు ఇంటర్ విద్యార్థులు స్కూటీపై వెళుతుండగా విద్యుత్ వైరు తెగిపోయి విద్యార్థులపై పడడంతో అక్కడికక్కడే విద్యార్థులు చనిపోయారు. అసెంబ్లీ సమావేశాలలో ఉన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి సమాచారం తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా సీఎం చంద్రబాబు దృష్టికి సమాచారాన్ని తీసుకువెళ్లారు. స్పందించిన సీఎం వారి కుటుంబాలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే ఉగ్రను, మంత్రి గొట్టిపాటిని ఆదేశించారు. సంఘటన జరిగిన వారం రోజుల లోపే కాంపెన్సేషన్ కింద ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల బాండ్లను శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ కలిసి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు.

## విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించండి

విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి జూలై 31 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. పట్టణంలో విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం, మురుగునీరు వంటివి ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కనిగిరి పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన, సుందరమైన కనిగిరి పట్టణాన్ని మనమందరం కలిసి నిర్మించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్ తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం జూలై 31 :వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా రెండవ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అనంతపురం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇందులో భాగంగా ప్రజల సమస్యలను మంత్రి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు మంత్రి భరోసా కల్పించారు.

## సురక్షిత త్రాగునీటి సరఫరా కు నిరంతర పర్యవేక్షణ అవసరం

■ ఆగస్టు 5 కల్లా అన్న క్యాంటీన్ల పనులు పూర్తి కావాలి ■ వాహనాలను అందుబాటులో ఉంచి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచండి ■ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ జూలై 31 :వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు సురక్షితమైన త్రాగునీటినే సరఫరా చేసేటట్టు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, బుధవారం ఉదయం డాక్టర్ కె ఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ - విద్యధరపురం, హెచ్ బి కాలనీ, గాంధీజీ మహిళా కళాశాల దగ్గర జరుగుతున్న అన్న క్యాంటీన్ల పునః నిర్మాణ పనులను ఆగస్టు 5 కల్లా, అన్ని వసతులతో, పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.అలాగే హనుమాన్ పెట్టలో గల వెహికల్ డిపోను సందర్శించి అక్కడున్న స్టోర్ ను పరిశీలించారు. పారిశుద్ధ నిర్వహణలో వాడుతున్న ప్రతి వాహనం అందుబాటులో ఉంచాలని, మరమతుల్లో ఉన్న వాహనాలను సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైతే ఇంకొన్ని వాహనాలను పెంచి పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, యస్ ఈ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శక్తి గలది నాలుక



తగవులకు కారణము
అదుపు లేని నాలుక
పచ్చని కాపురాలను
చేస్తుందోయ్! చీలిక
అన్నింటకి కేంద్రము
ఎముక లేని నాలుక
సాధనతో అగునోయ్!
పరమౌషధ మూలిక
పంచేంద్రియాలలో
నాలుకదే పైచేయి
మాట్లాడే ముందు
ఆలోచిస్తే హాయి
నాలుకకుంది శక్తి
వృధా చేయకూడదు
మాటలతో మనసులు
బాధ పెట్టకూడదు

**-గద్వాల సోమన్న**
9966414580

## చట్టాలపై విద్యార్థినులు కలిగి ఉంటాలి

**ఇబ్రహీంపట్నం, జూలై 31 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, సీడీపీవో కె.పుష్పలత ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్ వైజర్ జి.రమాదేవి హాజరై ఫోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్



టచ్ పై అవగాహన కల్పించారు. డిజిటల్ వీడియోను డిస్ ప్లే చేసి చూపించారు. కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పద్మలత, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు పి.సబిత, ఆర్.కృష్ణ కుమారి, జి.అరుణ, సహాయకురాలు పి.భవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

■ సీయోను మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి సురేష్ బాబు



**ఇబ్రహీంపట్నం జూలై 31(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్నంలోని అడవి క్వారీ పాఠశాలలో బుధవారం నాడు సీయోను మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికా దేశం నుండి వచ్చిన సిస్టర్ అలెక్స్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అవసరమైనపెన్ను, పెన్సిల్, స్కేలు, క్రేయాన్స్, ఎగ్జామ్స్ పాడ్ తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సీయోను మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి సురేష్ బాబు మాట్లాడుతు విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో శ్రద్ధలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్సాహం కలిగించేందుకు తమ వంతు సహాయంగా స్టేషనరీ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన అమెరికన్ సిస్టర్ అలెక్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిలునిచ్చినారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మోగులూరి సుశేశ్వరరావు, బ్యాల,ఎం రాజేష్,పాపారావు,బాబు, కిరణ్ కుమార్,ఉషా కిరణ్ హెచ్ యం జ్యోతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి డీఎల్ పీవో తనిఖీ

**ఇబ్రహీంపట్నం, జూలై 31 (వార్తా ప్రభ ప్రతినిధి):-** గుంటుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి వి.హెచ్.ఎస్.ఎస్.ఎన్.మూర్తి బుధవారం తనిఖీ చేశారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. తడి, పొడి చెత్త సేకరణ, వర్షా కాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు - పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. వాటర్ ట్యాంకు వద్ద క్లోరినేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. రక్షిత నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఎక్కడా పారిశుధ్యంపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్అండ్ఆర్డీ ఎం.మనోజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు- సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

■ ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ



**ఇబ్రహీంపట్నం, జూలై 31 (వార్తా ప్రభ ప్రతినిధి):**– విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సత్యనారాయణ సూచించారు. ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ కళాశాలలో సైబర్ నేరాలు – మత్తు పదార్థాల వినియోగంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ కొరియర్ సర్వీసులు, రుణాలు ఇస్తామని చేసే ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. హనీ ట్రాప్ లో పడి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడొద్దన్నారు. అపరిచిత లింకులను ఓపెన్ చేసి చిక్కుల్లో పడొద్దని సూచించారు. ఇటీవల విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గంజాయి వినియోగం ఎక్కువగా ఉందని విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సుమారు 150 మంది గంజాయి తాగే వారిని గుర్తించామన్నారు. గంజాయి విక్రయించినా, తాగుతూ పట్టుబడినా 20 ఏళ్ల జైలు శిక్ష పడుతుందని చెప్పారు. విద్యార్థులు గంజాయికి బానిసలై ఆరోగ్యాలను, భవిష్యత్ ను పాడు చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల రహిత సమాజం నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. సదస్సులో జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.డి.మస్తాన్ వలీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగుల్ మీరా, జాఫర్ సాధిక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు గజం విజయ్ నియామకం




**విజయవాడ పశ్చిమ జూలై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో బుధవారం జరిగిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ అత్యవసర సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. యూనియన్ కన్వీనర్ బళ్ళా రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన గవర్నింగ్ బాడీ నియామకం జరిగింది. గౌరవాధ్యక్షునిగా




జి.వి.రంగారెడ్డి (విజయవాడ), అధ్యక్షుడిగా గజం విజయ్ (విశాఖపట్నం), ప్రధానకార్యదర్శిగా మరీదు ప్రసాద్ బాబు (విజయవాడ), ఉపాధ్యక్షులుగా టి.జె.ప్రసాద్ (కర్నూలు), మహ్మద్ షరీఫ్ (విజయవాడ), కోశాధికారిగా సూరత్ బాలకృష్ణ (విజయవాడ), సంయుక్త కార్యకర్శులుగా షేక్ ఫయాజ్ (రాజమండ్రి), ఎద్దు సదాశివరావు (నెల్లూరు), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా స్వరూప (విజయవాడ), రెడ్డి సూర్యనారాయణ (విశాఖపట్నం),పీతల అప్పాజీ (విజయవాడ), కాట్రగడ్డ సురేష్, గురవారెడ్డి (విజయవాడ), యూసఫ్(విజయవాడ) తదితరులనియామకం జరిగింది. త్వరలో జిల్లాల కార్యవర్గం నియమించి రాష్ట్ర, జిల్లా ఎన్నికలు నిర్వహించనున్నామనిబళ్ళా రాధాకృష్ణకన్వీనర్ (94931 16036) విజయవాడ,జి.వి.రంగారెడ్డి గౌరవాధ్యక్షులు (9912615747) లు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# షేర్ మహమ్మద్ పేటలో సెబ్ సోదాలు..గంజాయి తో వ్యక్తి అరెస్టు




**జగ్గయ్యపేట జులై 31 (వార్తప్రభ)**మండలంషేర్ మహమ్మద్ పేట గ్రామంలో స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు నిర్వహించిన సోదాలలో సుంకిరెడ్డిపాలెం ప్రాంతంలో గల చెరువు వద్ద 200 గ్రాముల గంజాయిని కలిగి ఉన్న ఒడిస్సా రాష్ట్రంలోని కలహండి జిల్లాలో కైరుపడారు గ్రామమునకు చెందిన సంతోష్ ఖానసమా అనే వ్యక్తిని గుర్తించి అరెస్టు జరిగిందని.ఈ వ్యక్తి స్థానిక ఆటో నగర్ ప్రాంతం లో ఒక కెమికల్ ఫాక్టరీ నందు స్విఫ్ట్ ఇన్చార్జి గా భాద్యతలు నిర్వహిస్తున్నాడని.ఇటీవలి తన స్వగ్రామమునకు వెళ్లిన ఇతను. తిరిగి వచ్చేటప్పుడు తన కూడా ఈ గంజాయిని. తీసుకుని వచ్చిన ఇతను గంజాయి సేవించడాని కి అలవాటు పడటంతో పాటు. ఈ ప్రాంతంలోని వ్యక్తులకు సైతం కొద్దికొద్దిగా విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ విధంగా ఎవరైనా సరే గంజాయిని కలిగి ఉన్నను, రవాణా చేసినను ఇతరులకు అమ్మినను కఠినమైన చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు.

# పుట్టినరోజు సందర్బంగా పాఠశాల కు కలర్ ప్రింటర్ మరియు స్కానర్ బహుకరణ



**జగ్గయ్యపేట జులై 31 (వార్తప్రభ)**మండలం లోని తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిరుమల గిరి లో సి. హెచ్. చాముండేశ్వరి టీచర్ కుమార్తె క్రితిక పుట్టినరోజు సందర్భంగా పాఠశాల కు కలర్ ప్రింటర్ మరియు స్కానర్ మండల విద్యాశాఖధికారి ఎల్. చిట్టిబాబు చేతులు మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సి. హెచ్. వెంకటేశ్వర్లు కి అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రసాదబాబు, రత్నం అందరూ క్రితిక కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.చాముండే శ్వరి మరియు నరసింహారావు దంపతులను హె చ్. ఎమ్. వెంకటేశ్వర్లు దుస్సాలువతో సత్కరించారు.

# యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోండి...

■ జీవితంలో ఎదగాలంటే కంఫర్ట్ జోన్ వదలాలి.
■ చిరుద్యోగం నుండి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినవారే ఆదర్శం.. ■ జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగ అవకాశాలు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన




**విజయవాడ పశ్చిమ జూలై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని చిన్నచిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని చిరుద్యోగం నుండి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినవారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన నిరుద్యోగ యువతకు సూచించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్కు చెందిన ఎస్కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెంట్ కెఎల్ గ్రూప్ వారి సౌజన్యంతో అమెజాన్ సంస్థలో ఉద్యోగాల భర్తీ కి బుధవారం గొల్లపూడి నందుగల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత నివాసానికి సమీపంలోనే ఉద్యోగాలు పొందలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. కష్టాల నుండే సుఖాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు. జీవితంలో సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన సూచించారు. కెఎల్ గ్రూప్ అమెజాన్ సంస్థ ప్రతినిధి రమణ మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో కార్యకలాపాలు వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నారన్నారు. నెల్లూరు సమీపంలో తడ వద్ద గల తమ సంస్థ నందు ఉద్యోగ అవకాశలను కల్పించాలని ఆలోచన ఉందని ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ కోరిక మేరకు గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. తమ సంస్థలో అసోసియేట్ ఉద్యోగానికి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఇంగ్లీష్ భాషను చదివి అర్థం చేసుకునే పదవ తరగతి ఇంటర్, డిగ్రీ చదువు కున్న వారిని ఎంపిక చేస్తామన్నారు. ఎంపికై ఉద్యోగంలో చేరిన వారికి కంపెనీ సమీపంలో హాస్టల్ నందు నామమాత్రపు రుసుముతో వసతి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. హాస్టల్ నుండి సంస్థ కార్యలయం వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాలు ఉంటాయని అదనపు పని దినానికి రోజుకు 1275 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. రోజుకు రెండు షిప్టులు ఉంటాయని ఎదో ఒక షిప్టులో పని చేయవలసి ఉంటుందన్నారు. ఎంపికైన గిరిజన యువత పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడిరగ్ ,అన్లోడిరగ్ వంటి పనులను నిర్వహించవలసి ఉంటుందని ఇందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జాబ్ మేళాకు 66 మంది నిరుద్యోగ గిరిజన యువత హాజరు కాగా అర్హత కలిగిన 52 మందిని ఎంపిక చేయడం జరిగిందని నిర్వహకురాలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీత తెలిపారు. జాబ్ మేళాలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్బాబు, నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు జీవితం నాశనం

■ మాదకద్రవ్యాలు మత్తు లో పడకండి ■ చెడు అలవాట్లు వున్న వారితో స్నేహం చేయకండి
■ వెస్ట్ జోన్ ఏ సి పి మురళీ కృష్ణా రెడ్డి పిలుపు




**విజయవాడ పశ్చిమ జూలై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దగ్గరైతే ఉజ్వల భవిష్యత్తు, జీవితం నాశనమవుతుందని విజయవాడ వెస్ట్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు, చలువాది మల్లిఖార్జున రావు ఇంజినీరింగ్ కళాశాల్లో బుధవారం మాధకద్రవ్యాల నివారణ, సైబర్క్రైమ్ అంశాలపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మురళీకృష్ణరెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఈ దశలోమత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. చెడు అలవాట్లు ఉన్న వాటితో స్నేహం చేయొద్దని పిలుపునిచ్చారు. మత్తు కలిగించే ఏ పద్దార్థాన్ని కూడా రుచి చూడాలని భావించవద్దని, ఒకసారి దానికి అలవాటు పడితే జీవితాంతం దానిని వదలలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. యువత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన ఉపాధిని పొందాలన్నారు. ఆ దిశగా తమ ప్రయాణం కొనసాగాలన్నారు. మత్తుకు బానిసలైతే కేవలం ఆ వ్యక్తికే కాకుండా యావత్ సమాజానికి తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాలను స్వీకరించటమే కాకుండా వాటిని కలిగి ఉన్నా తీవ్రమైన శిక్షలను వేయాలని చట్టం చెబుతుందన్నారు. సాంకేతిక అంశాలపై అవగాహన ఉన్నప్పటికీ అత్యాశ లేదా నిర్లక్ష్యం వలన ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు ఆన్లైన్లో మోసాలు చేయటానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారని, అనేక వ్యామోహాలను కలిగిస్తుంటారని వివరించారు. వాటిపై అవగాహనతో ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మొద్దని, ముఖ్యంగా ఆన్ లైన్ మోసాలు విషయం లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా ఫోన్ ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సీఐ టీ గణేష్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎంపీ బాల శౌరి కు కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణ సంఘం!!!




**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేయించాలని పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ వల్లభనేని బాలసౌరి కి మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు, బుధవారం పరాస్ పేట లో జరిగిన బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, హిందూ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ.....కుల మతాలకు అతీతంగా సేవలందించిన స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర ఎంతో పట్టుదలతో ఉన్నారని అన్నారు. కనీసం మున్సిపాలిటీలో మెజార్టీ వైకాపా కౌన్సిలర్లు ఈ విషయాన్ని ఇప్పటికైనా గుర్తించి వైకాపా కార్పొరేటర్లు మచిలీపట్నం నగరపాలక సంస్థలో పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం కౌన్సిల్ తీర్మానం చేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలను తీర్చాల్సిన బాధ్యత వైకాపా కార్పొరేటర్ల పై కూడా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు, కార్యవర్గ సభ్యులు, పి. వి. ఫణి కుమార్, ముప్పర్తి సుబ్రమణ్యం, జమ్మలమడక సేతురామయ్య కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం




**జగ్గయ్యపేట జులై 31 (వార్తా ప్రభ)** పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏజెండాలోని పలు అంశాలు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణములో ఆవులు, వీధి కుక్కల సమస్య అధికంగా ఉందని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డ్ కౌన్సిలర్ నూకల సాంబ మాట్లాడుతూ పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బడ్డీ కొట్టు తొలగించడంలో అధికారులు అలసత్వం చూపడంతో తాము కూడా గోడ పగలగొట్టి బడ్డీ కోట్లు వేసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ను కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బడ్డీకోట్టు ను వెంటనే తొలగించాలని అధికారులకు తెలియజేసారు. మరియు నూకల సాంబ మాట్లాడుతూ పట్టణ పరిధిలో అనధికార లేఔట్లు వల్ల మున్సిపాలిటీకి రావలసిన 10శాతం స్థలం రాకపోగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత మున్సిపాలిటీ పై పడుతుందని కావున అక్రమ లేఔట్లు వేయకుండా సిఆర్డిఏ అనుమతులతో ప్లాట్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరో కౌన్సిలర్ వట్టె మనోహర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం చేస్తున్నాడని తాను అన్ని ఆధారాలు సేకరించానని అవకాశం ఇస్తే కౌన్సిలర్లు అందరికీ డిస్ప్లే చేసి చూపిస్తానని సానిటరీ ఇన్స్పెక్టర్ను విధులు నుండి తొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇతర కౌన్సిలర్లు మాట్లాడుతూ త్రాగునీరు సమస్య అధికంగా ఉందని, మున్సిపాలిటీ సరఫరా చేసే త్రాగునీరులో పురుగులు వస్తున్నాయని. శానిటేషన్ వ్యవస్థ అధ్వానంగా ఉందని. వీధిలైట్ల సమస్య ఉందని. పట్టణంలోని పలు హాస్పిటల్స్ వ్యర్థాలను వేపల వాగు, ఎర్ర కాలువలలో కలవడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని. వార్డుల్లో చిన్న చిన్న సమస్యలు తీర్చడానికి కూడా అధికారులు అలసత్వ వహిస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏర్పాటు అయిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాస పుత్రిక అయిన సచివాలయ వ్యవస్థ వల్ల ఎటువంటి పట్టణం లో ఉపయోగం లేదని. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని. సచివాలయాలకు ఎప్పుడు వెళ్లిన కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని. సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదని. మరియు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది కూడా విధుల్లో అలసత్వం చూపుతున్నారని. విధుల్లో అలసత్వం చూపుతున్న అధికారులను, సిబ్బందిని సస్పెండ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. మరియు జగ్గయ్యపేట పురపాలక సంఘానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సాలిడ్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ కోసం నాలుగున్నర ఎకరాల భూసేకరణ కోసం 3.24 కోట్లు మంజూరయ్యాయని తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆగస్టు 15న అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ఏసిపి రవికిరణ్ మరియు శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య



**జగ్గయ్యపేట జూలై 31 (వార్తా ప్రభ)** పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ ఆధ్వర్యంలో మంగళవారం కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎసిపి రవికిరణ్, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ పోలీస్ శాఖ తెలిపిన విధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని. మత్తు పదార్థాల వల్ల నేరాలు పెరిగిపోతున్నాయని పోలీస్ వారి సహాయంతో నియోజకవర్గంలో గంజాయి మత్తు పదార్థాల నివారణ చర్యలు చేపడుతామని అన్నారు. మరియు విద్యార్థులకు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చుని . నేటి యువతలో నిరాశ నిస్పృహాలు పెరిగిపోతున్నాయని, మానవతా విలువలు కలిగి స్వామి వివేకానంద అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో పైకి రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డాక్టర్ ఏసీపి రవి కిరణ్ మాట్లాడుతూ అత్యాశతో సైబర్ నేరాలకు ప్రజలు బలవుతున్నారని. సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా. మన పర్సనల్ డేటాను సేకరించి సైబర్ నేరగాళ్లు బ్లాక్ మెయిల్ కు పాల్పడే అవకాశం ఉన్నందున . విద్యార్థులు అవగాహన కలిగి ఉండి కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. మరియు సైబర్ నేరాలు జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 కి సమాచారం ఇవ్వడం వల్ల ఆర్థిక నష్టాలను తగ్గించవచ్చని. అంతేకాకుండా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. చుట్టుపక్కల ఎవరైనా మత్తు వినియోగిస్తూ ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్సై పద్మారావు, వత్సవాయి పెనుగంచిప్రోలు ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైవే అధికారుల నిర్లక్ష్యం

చిన్నపాటి వర్షానికే చెరువుల మారుతున్న రోడ్లు

అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు




**ఇబ్రహీంపట్నం జూలై 31(వార్తా ప్రభ ప్రతినిధి ):** –కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ప్రధాన జంక్షన్ అయినటువంటి అటువైపు ఎన్టిటిపిఎస్ ఇటు ఆర్టీసీ డిపో వెళ్లేదారిలో చిన్నపాటి వర్షానికి నేషనల్ హైవే రోడ్డు చెరువుల మారుతుంది. వర్షం నీరు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక హైవే పైన నిలిచిపోతుంది. దీంతో ప్రయాణికులు ముఖ్యంగా పాదాచారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై ఎన్నిసార్లు చెప్పిన కూడా నేషనల్ హైవే అధికారులు అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు స్థానికులు. సంఘటన స్థలాన్ని బిజెపి నేతలు బుధవారం సందర్శించారు. వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్ కంపా శ్రీనివాసరావు,అర్జా శ్రీధర్,నరేష్ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై కేసు నమోదు చేసిన పెనుగంచిప్రోలు ఎస్ఐ



**పెనుగంచిప్రోలు జులై 31 (వార్తప్రభ)**బుధవారం తెల్లవారుఝామున పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై కి రాబడిన సమాచారం మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి హైదరాబాద్ కి ఇసుకను ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఒక లారీతో పాటుగా లారీ డ్రైవర్ రామిశెట్టి రామకృష్ణ మరియు లారీ యజమాని తాటి గోపాలకృష్ణ అను వారిద్దరిని కొణకంచి అడ్డరోడ్డు వద్ద వారి సిబ్బంది సహాయంతో అదుపులోనికి తీసుకుని వారిద్దరిపై కేసు నమోదు చేసారు.

# పంట కుంట పనిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**మైలవరం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఆ గ్రామ రైతు ఉల్లి బోయిన సోమయ్య పొలంలో ఉపాధి పథకం ద్వారా తవ్వుతున్న పంట కుంట పనిని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన బుధవారం పరిశీలించారు. ఈ పని వలన కలిగే లాభాలను కలెక్టర్ రైతుకి వివరించారు. అనంతరం కలెక్టర్ ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, జిల్లా పంచాయతీ అధికారి శివప్రసాద్ యాదవ్, ఎంపీడీవో పి.శ్రీనివాస్,ఉపాధి హామీ ఏపీవో వి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, ప్లాంటేషన్ సూపర్వైజర్ సాయిల కాంతయ్య,ఇతర శాఖల అధికారులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి

## ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ వినతి

**విజయవాడ:-జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఇప్పటికే పెద్ద సంఖ్యలో బకాయిలు ఉన్నాయని వాటిని విడుదల చేసి, ఆసుపత్రులపై భారాన్ని తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ (ఆషా) అధ్యక్షుడు డాక్టర్ కె.విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. దాదాపు 8 నెలలుగా బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని. తాజా పరిణామాల్లో నెలకొన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆసుపత్రులను నిర్వహించలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్న ఆసుపత్రులకు గత ప్రభుత్వం రూ.1750 కోట్లు బకాయి పడినప్పుడు ఆసుపత్రుల నిర్వహణ భారంగా ఉందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు నోటీలు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు తక్షణం రూ.500 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి విడుదల చేయలేదన్నారు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రులకు రావాల్సిన బకాయిలు రూ.2వేల కోట్లకు పెరిగిపోయాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. అయినప్పటికీ బకాయిలు బాగా పేరుకుపోవడం వల్ల ఆసుపత్రుల నిర్వహణ చాలా కష్టంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు.

# యార్లగడ్డ చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ



**గన్నవరం : జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే ఆయన మలవల్లి పారిశ్రామికవాడ లో పూర్తిస్థాయి పరిశ్రమ ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పర్యటించి పారిశ్రామికవేత్తల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం పారిశ్రామికవాడలోని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూములు పొందిన పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశమై మల్లవల్లి లో పరిశ్రమ లు ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ బొల్లారంలోని పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమైన యార్లగడ్డ గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కు ముందుకు రావాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని వారికి హామీ ఇచ్చారు. పారిశ్రామికవాడ అభివృద్ధి కి యార్లగడ్డ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమయి పరిశ్రమ ల ఏర్పాటుకు మార్గం సుగమంఅవుతుంది. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన కోసం గతం లో భూముల పొందిన పారిశ్రామికవేత్తలను తిరిగి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరలు తగ్గిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవల్లితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సియం ప్రకటించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలోని సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.....

# రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడకు ఆదరణ పెరిగింది

## జిల్లా కార్యదర్శి విజయ్ గోగులమూడి



**గన్నవరం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గం ప్రసాదంపాడు లోని సెంట్ ఆన్స్ సీబీఎస్సీ పాఠశాలలో బుధవారం సాయంత్రం కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను ఘనంగా నిర్వహించినట్లు కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘ కార్యదర్శి గోగులమూడి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎంపికైన విద్యార్థులు చిత్తూరు జిల్లా కుప్పంలో ఆగస్టు 10, 11 వ తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి సుమారు 150 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. అక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన జట్టు నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహిస్తారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని రాష్ట్రంలో ప్రతి జిల్లాలను ప్రతి గ్రామంలోనూ విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడను ఆడుతున్నారని అన్నారు. ఈ పోటీలకు పరిశీలకులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నూతలపాటి జగదీష్ పాల్గొన్నారు. జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడలో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. అలాగే రాష్ట్రానికి జిల్లాకి కూడా కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అరుణ మేరీ, వ్యాయామ ఉపాధ్యాయులు జలసూత్రం వెంకట్రావ్, యు ఎఫ్ ఓ అధినేత బొల్లెద్దు బాగరాజు, పీఈటీ లు తాటి శెట్టి స్వామి, కవిత, లక్ష్మణరావు దివ్య, పవన్, శ్రీలత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల ఉద్యమనేత ఉపేంద్ర బాబు

## ఐజెయు అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డి నివాళులు




**విజయవాడ : జూలై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిబద్ధతగల జర్నలిస్ట్ ల ఉద్యమనేత కీ"శే" జి.ఉపేంద్ర బాబు అని ఐజేయుఅధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. జర్నలిస్టులు నాన్ జర్నలిస్టుల ఐక్యతకు ఆయన ఏనలేని కృషి చేశారన్నారు. ఉపేంద్ర బాబు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా, తాను ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల ఉద్యమ నిర్మాణానికి, విస్తరణకు చేసిన కృషిని ఆయన వివరించారు. ఉపేంద్ర బాబు జర్నలిస్టుల ఉద్యమానికి అందించిన సేవలకు చిరస్మరణీయంగా ఆయన పేరిట ఒక కార్యక్రమానికి రూపకల్పన చేస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇటీవల మృతి చెందిన ఉపేంద్ర బాబు సంస్మరణ సభ బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్లో లో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. సభలో శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతిలో తనను ఉద్యోగంలో రిక్రూట్ చేసింది ఉపేంద్ర బాబు అని గుర్తుచేసుకొని ఆయనకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఉపేంద్ర బాబు పేరిట ప్రతి ఏడాది ఒక కార్యక్రమాన్ని నిర్వహించడానికి రూపకల్పన చేస్తామని ఐ.వి సుబ్బారావు వెల్లడించారు. ఉపేంద్ర బాబు సన్నిహితులు, సుదీర్ఘకాలం ఆయనతో కలిసి పనిచేసిన విజయవాడ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శిపి.వెంకట్రావు మాట్లాడుతూ ఉపేంద్ర బాబు మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఆయన పుస్తకాల పఠనం పట్ల ఎంతో ఆసక్తి కనపరిచేవారని మహాభారతాన్ని కూడా ఆయన అధ్యయనం చేశారని వెంకట్రావు పేర్కొన్నారు. ఉపేంద్ర బాబు, పొత్తూరు పుల్లయ్య, వి.కే.యం తిలక్, అంబటి ఆంజనేయులు తాను కలిసి విజయవాడలో ఏపీయూడబ్ల్యూజే కార్యాలయిం నిర్మాణానికి దాతల నుండి విరాళాలు సేకరించామని గుర్తు చేశారు. ఈ సభలో ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్. కె బాబు, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ రమణారెడ్డి, ఉపేంద్ర బాబు కుమారుడు జి.అజయ్ తదితరులు మాట్లాడుతూ ఉపేంద్ర బాబు జర్నలిస్టుల ఉద్యమాలకు చేసిన సేవలను కొనియాడుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

**వేదికపై విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు**

కె.జయరాజ్ ,దాసరి నాగరాజు, ఏ.పీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ ఆశినులయ్యారు. తొలుత ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు వక్తలను వేదిక పైకి ఆహ్వానించగా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉపేంద్ర బాబు చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

# కంకిపాడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో హత్యాయత్నం

## ఆస్తి పత్రాల విషయంలో వాగ్వాదం

## గత కొద్ది నెలలుగా తిప్పించుకుంటున్న వైనం



**కంకిపాడు జూలై 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)**కంకిపాడు సబ్ రిజస్ట్రారు కార్యాలయంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కంకిపాడు సబ్ రిజస్ట్రారు కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తిని గంగూరు గ్రామానికి చెందిన రెహమాన్ గత కొద్ది నెలల క్రితం ఆస్తి పత్రాలకు సంబంధించిన కాగితాలు కోసం సంప్రదించాడు. దీనికి గాను కార్యాలయంలో పని చేస్తున్న శ్రీనివాస్ ఇస్తాను అని చెప్పి రెహమాన్ అనే వ్యక్తి వద్ద కొంత నగదును తీసుకున్నాడు. అప్పటి నుంచి నేటి వరకు సంబందించిన కాగితాలు ఇవ్వకుండా తిప్పుతుండడంతో విసుగుచెందిన రెహమాన్ రోజు మాదిరిగానే బుధవారం కూడా కార్యాలయానికి వచ్చి కాగితాలు ఇవ్వమని అడగడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో రెహమాన్ తన వెంట తెచ్చుకున్న కత్తితో శ్రీనివాస్‌ను చాతిపై దాడి చేశాడు. ఈ దాడులు శ్రీనివాసరావు తీవ్ర గాయాలు పాలయ్యారు ఇది గమనించిన కార్యాలయంలో ఉన్న వ్యక్తులు రెహమాన్‌ను అడ్డుకొని పక్కనే ఉన్న గదిలోకి పంపించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాయపడిన శ్రీనివాస్‌ను ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ త్రినాథ్‌రావును, ప్రత్యక్షసాక్షులు నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అదనపు ఎస్ఐ తెలిపారు.



**సబ్ రిజిస్ట్రార్ వివరణ అడగగా** శ్రీనివాస్‌కు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని, మేము అడిగినప్పుడు కార్యాలయానికి టీ, టిఫిన్ , భోజనాలు తీసుకొస్తుంటాడని తెలిపారు. కార్యాలయంలో జరిగిన సంఘటనకు కార్యాలయ సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదని సబ్ రిజిస్ట్రార్ పోలీసులకు తెలిపినట్లు వివరణ ఇచ్చారు.

# మార్పులకనుగుణంగా మారితేనే సంస్థల మనుగడ

◆ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ◆ వైభవంగా విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ వజ్రోత్సవం




**విజయవాడ జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: తాము పనిచేస్తున్న సంస్థను కాపాడుకోవటానికి ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడటం...పని పట్ల నిబద్ధత కలిగి ఉండటం విశాలాంధ్ర ఉద్యోగుల సొత్తు అని వక్తలు కొనియాడారు. విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పడి 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక చుట్టుగుంట చంద్రం బిల్డింగ్‌లో బుధవారం యూనియన్ వజ్రోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) అధ్యక్షుడు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర సహకార సంస్థ విధానంలో ఏర్పడిరదని... లాభాలు వచ్చినా, నష్టాలు వచ్చినా పాలుపంచుకునేది ఉద్యోగులేనన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారితేనే ఏ సంస్థలైన మనుగడ సాగిస్తాయన్నారు. ప్రకటనలు ఎవరు ఇచ్చినా తీసుకోవచ్చని, ఆ ప్రకటనల్లో తప్పులు ఉంటే వార్తగా రాసే అవకాశం ఉందన్నారు. శక్తి కొలది ఇతర పత్రికలతో పోటీ పడాలన్నారు. ఏ చిన్న లాభం వచ్చినా అది సంస్థ ఉద్యోగులకు, సంస్థ ఆధునీకరణ, విస్తరణకు వినియోగించాలని సూచించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి గవర్నింగ్ బాడీలో ఎంప్లాయీస్ యూనియన్ తరపున ఒకరికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన సూచించారు. ఉద్యోగులకు విశ్వాసం కలిగించే రీతిలో యాజమాన్యం వ్యవహరించాలన్నారు.ప్రపంచ ధనవంతుల్లో 2వ, 3వ స్థానాల్లో నిలిచిన వ్యక్తుల పేర్లను పార్లమెంట్‌లో ప్రస్తావించకూడదని లోక్‌సభ స్పీకర్ ఆదేశించటం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కరోనా సమయంలో రోజుకు వెయ్యికోట్ల రూపాయలు ఆదాయాన్ని అదాని సంస్థలు ఆర్జించాయన్నారు. కనీసం ఇప్పుడున్న రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే స్థాయికి దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీల ద్వారానే రాజకీయాల్లో మార్పు కనిపిస్తుందన్నారు. గతంలో యూపీఏ చేసుకున్న అణు ఒప్పందం తప్పని వామపక్షాలు ప్రభుత్వం నుంచి బయటకు వచ్చాయని... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే విషయం చెబుతోందన్నారు. ఒకప్పుడు చెన్నా మంత్రిని జైలులో వేస్తే విశాలాంధ్ర పత్రిక మొదటి పేజీలో ప్రచురించిందన్నారు. ఆధునిక ప్రపంచంలో ఏదీ దాచే పరిస్థితి లేదన్నారు.ప్రజాపక్షం దిన పత్రిక సంపాదకులు మక్కెన సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిజానికే కాకుండా జర్నలిస్టులకు కూడా విశాలాంధ్ర నాయకత్వం వహించిందన్నారు. పత్రిక ముద్రణ కోసం డీటీపీ విధానాన్ని మొదటి సారి ప్రవేశపెట్టింది విశాలాంధ్ర పత్రికలోనే అన్నారు. విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పడిన పరిస్థితులు, ఎదురైన సమస్యలను సోదాహరణంగా వివరించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ విశాలాంధ్ర అభివృద్ధికి ఏపీయూడబ్ల్యూజే పూర్తి సహకారం అందిస్తుందన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎస్కె బాబు మాట్లాడుతూ యాజమాన్యం, యూనియన్ పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. వజ్రోత్సవాన్ని పురస్కరించుకుని విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్‌లో పని చేసిన సీనియర్ నాయకులను అతిథులు సత్కరించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరినాథరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, ఎం.మురళీకృష్ణ పాల్గొన్నారు. ముందుగా సీహెచ్.అజయ్‌కుమార్ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు అబ్బురపరిచాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అధ్యక్షులు పి.చంద్రానాయక్, కోశాధికారి ఆర్.పిచ్చయ్య ఆలపించిన అభ్యుదయ గీతాలు, సీనియర్ పాత్రికేయులు రొమిలా గీతాలు అలరించాయి. కూన అజయ్‌బాబు, మోదుమూడి మురళీకృష్ణ పూర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత వైభంగా జరిగింది.

# విధి నిర్వహణలో సహకారాన్ని అందించిన అన్ని విభాగాల సిబ్బందికి కృతజ్ఞతలు

## విజయవాడ పశ్చిమ తహసీల్దార్ కిశోర్ బాబు

## విజయవాడ పశ్చిమ తహసీల్దార్ కి ఘన సత్కారం



**విజయవాడ పశ్చిమ జూలై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాను పశ్చిమ తహశీల్దార్ గా పనిచేసినంతకాలం తనకు అన్ని విభాగాల ప్రభుత్వం అధికారులు, సిబ్బంది ఎంతో సహకారాన్ని అందించారని వారందరికీ కృతజ్ఞతలని పశ్చిమ తహశీల్దార్ కిషోర్ బాబు అన్నారు.విజయవాడ పశ్చిమ మండలం తహశీల్దార్ గా పనిచేసిన కిషోర్ బాబుకు బుధవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన ఎన్నికల సమయంలో బాధ్యత లు స్వీకరించి సమర్థవంతముగా విధులను నిర్వర్తించారు కిషోర్ బాబుకి ప్రభుత్వం బదిలీ చేసిన సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానం చేసి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు, నా సహచరులు, పోలీస్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు సహకారం తో ఎన్నికల విధులు ఏ చిన్న పొరపాటు లేకుండా సమర్థవంతముగా నిర్వహించడం జరిగింది అని వీరి అందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు..ఈ వీడ్కోలు సభలో డిప్యూటీ తహశీల్దార్లు శ్రీనివాసరావు, అప్పారావు, విఆర్వో లు సిరి వెన్నెల, ఇంద్రజ, సాహిత్య, విజయలక్ష్మి, అరుణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫణి జూనియర్ అసిస్టెంట్ గిరీష్ , తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో తీయనిది స్నేహమే

## చిట్టినగర్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు



**విజయవాడ పశ్చిమ, జూలై 31, (వార్తా ప్రభ ప్రతినిధి) :** స్నేహితుల దినోత్సవ వేడుకలు చిట్టినగర్ నగరాల కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చిట్టి నగర్ లోని నగరాల శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి కళ్యాణ మండపం ప్రాంగణంలో దేవస్థానం కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, నగరనాడు రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్ అద్వర్యం లోజరిగిన స్నేహితుల దినోత్సవం వేడుకలో తొలుత కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకుంటు స్నేహితుల మధ్య ఉన్న పవిత్ర బంధం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పోతిన శ్రీనివాసరావు, పోతిన ధర్మరావు, పణుకు రమేష్, మజ్జి శ్రీనివాసరావు, మంజుభార్గవి, నీలిమ, శ్రావని, మోహన్, నారాయణ, పవన్ ,సురేష్ ,వాసు, మల్లేశ్వరరావ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పిళ్లా శ్రీనివాసరావు, పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ మన పవిత్ర స్నేహ సంబంధాలు మంచి స్నేహితులు గా ఎదుటివారికి ఆదర్శంగా నిలిచి సమాజంలో మంచి పెరుప్రఖ్యాతలు గడించాలని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిపారు.

# భవానిపురం నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**విజయవాడ పశ్చిమ, జూలై 31, (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ భవానిపురం నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సంఘం గౌరవ సలహాదారులుగా రామేశ్వరపు నారాయణ, సంఘం అధ్యక్షులుగా కాపారపు శ్రీనివాసరావు, సంఘం ప్రధాన కార్యదర్శిగా కోడమంచలి గిరి, ఉపాధ్యక్షులుగా పెదపూడి హేమంత్ ,సహాయ కార్యదర్శిగా ముంగంటి రాజ్ కుమార్, కోశాధికారిగా సుందర పల్లి దాసు, సహాయకోశాధికారిగా కాపారపు గౌతమ్ ను ఎన్నుకున్నారు. మొత్తం 27 మందితో నూతన కమిటీ ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు,ప్రధాన కార్యదర్శి కేసనకుర్తి ఈశ్వరరావు , శ్రీ కనకదుర్గ విజయవాడ నాయి బ్రాహ్మణ క్షవురవృత్తిదారుల సంఘం అధ్యక్షులు నవిరి మహేష్, బీసీ సంఘం నాయకులు ఉప్పాడి రాము , నాయి బ్రాహ్మణ సేవా సంఘం సహాయ కార్యదర్శి మల్లవరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట మండల కేంద్ర శిగలో కొత్త సొగసులు



**విస్సన్నపేట జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఆక్రమణ దారులకు నోటీసులు ఇవ్వవలసిందిగా పంచాయతీ ఈవో ను ఆదేశించారు. ఎమ్మెల్యే రాకతో విస్సన్నపేట మండల కేంద్ర రూపురేఖలు మారనున్నాయని విసన్నపేట శిగలో కొత్త సొగసులు చూడనున్నామని సర్వత్ర అనుకుంటున్నారు.

# విద్యార్థుల ప్రతిభకు పురస్కారం

**● అలయన్స్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు**





**కాకినాడ రూరల్/కరప,జూలై 31 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెద్దాపురపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కాకినాడ రూరల్ నియోజక వర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా నిర్వహించిన శిక్ష సప్తహ కార్యక్రమంలో పెద్దాపురపాడు హై స్కూల్ నుండి త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన ఆరుగురు విద్యార్థినులకు అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు అలై సలాది పుష్పవతి అధ్యక్షతన జ్ఞాపికలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యని అభ్యసిస్తూ ఎంతో ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ కావడం అభినందించదగ్గ విషయం అని ముందు ముందు ఈ విద్యార్థులు ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పంతం నానాజీ మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గల పెద్దాపురం పాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులంతా ఎంతో అదృష్టవంతులు అని ఇక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా కష్టపడుతున్నారని అలాగే పాఠశాల విషయంలో ఎటువంటి లోటు పట్లు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే దానిని నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీ,డాక్టర్ చప్పిడి, శ్రీనివాసరావు అతిధులు విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శేషరావు, మంగదేవి,లక్ష్మి,కె.వీరమణి,బి.సురేష్ బాబు, జి.వెంకటరావు,ఎన్ . వెంకటేశ్వర్రావు,కె. రామపండు, వనుం ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ



**హనుమాన్ జంక్షన్,జూలై 31 (వార్తాప్రభ) :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే ఆయన మలవల్లి పారిశ్రామికవాడ లో పూర్తిస్థాయి పరిశ్రమ ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పర్యటించి పారిశ్రామికవేత్తల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం పారిశ్రామికవాడలోని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూములు పొందిన పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశమై మల్లవల్లి లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ బొల్లారంలోని పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమై న యార్లగడ్డ గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కు ముందుకు రావాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని వారికి హామీ ఇచ్చారు. పారిశ్రామికవాడ అభివృద్ధి కి యార్లగడ్డ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమయి పరిశ్రమ ల ఏర్పాటుకు మార్గం సుగమంఅవుతుంది. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన కోసం గతం లో భూముల పొందిన పారిశ్రామికవేత్తలను తిరిగి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరలు తగ్గిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవల్లితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సియం ప్రకటించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలోని సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ... ఇబ్బంది పడుతున్న ప్రజలు



**చంద్రగిరి,జూలై 31 (వార్తాప్రభ) :** నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో సుమారు 70 సంవత్సరాలు కుపైన చరిత్ర కలిగిన విద్యుత్ కార్యాలయం ఉన్నది. ప్రస్తుతం విద్యుత్ కార్యాలయం ఆవరణంలో అడిషనల్ ఇంజనీర్ ఆఫీస్ (ఏ డి), ఆపరేషన్ ఏఈ ఆఫీస్, చంద్రగిరి షిఫ్ట్ ఆపరేటర్ల ఆఫీస్, రూరల్ ఏఈ ఆఫీస్, కరెంట్ బిల్లులు కట్టే ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీస్ (ఈ ఆర్ ఓ) ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కార్యాలయందు సుమారు 60 నుంచి 70 మంది వరకు సిబ్బంది పని చేస్తున్నట్లు సమాచారం. చంద్రగిరి మండలంలో ప్రతి ఒక్క కార్యాలయంలోకి వెళ్లేందుకు ఆవరణంలో ముందు బాగాన సంబంధిత కార్యాలయము యొక్క సూచికబోర్డును ఏర్పాటు చేసుకుంటారు. కానీ సుమారు 70 సంవత్సరములుగా ఒకే చోట ఉన్న విద్యుత్ కార్యాలయంకు సూచిక బోర్డు మాత్రం కనపడకపోవడం చాలా దురదృష్టకరం.అదే రోడ్డులో కాస్త దూరముగా ఉన్న విద్యుత్ కార్యాలయం కు సంబంధించిన 132/33 కె.వి. కార్యాలయము నకు బోర్డు ఏర్పాటు చేసి ఉన్నారు. ఆ బోర్డు ని చూసి చాలామంది ప్రజలు ,వృద్ధులు ,వికలాంగులు నడిచి నడవలేక ఆ కార్యాలయము వద్దకు వెళ్లి కరెంటు బిల్లులు కట్టించుకోవాల్సిందిగా కోరుతున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది విద్యుత్ బిల్లులు కట్టే స్థలం ఇది కాదని ముందరే ఉందని అక్కడ వెళ్లి విద్యుత్ బిల్లులు కట్టుకోండి అని చెప్పుతున్నారు. మరలా తిరిగి ముందుకు వచ్చి రోడ్డుపై వెళ్లే వాళ్ళని విద్యుత్ బిల్లులు ఎక్కడ కట్టాలని కనుక్కొని కార్యాలయం వద్దకు వచ్చి విద్యుత్ బిల్లులు కడుతున్నారు. ప్రజలు, వృద్ధులు, వికలాంగులను ఇబ్బందికి గురి చేయకుండా ఇకనైనా సంబంధిత అధికారులు విద్యుత్ బిల్లులు కట్టేందుకు, అధికారుల కార్యాలయలకు వెళ్లేందుకు విద్యుత్ కార్యాలయం ఆవరణం ముందు భాగాన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకం చిన్న సన్నకారు రైతులకు ఊతమిస్తుంది - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**● జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు, పూల తోటల పెంపకం**







**మైలవరం,జూలై 31 (వార్తాప్రభ) :** ఉపాధి హామీ పథకం చిన్న సన్నకార రైతులకు ఊతమిస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యం లో మైలవరం మండలం పుల్లూరు గ్రామ శివారు కొత్త మంగాపురంలో చేపట్టిన మల్లెతోటలను బుధవారం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సందర్శించారు.డ్వామా పిడి జె.సునీత తో కలిసి కలెక్టర్ రైతుల తో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ నూరు శాతం సబ్సిడి క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు,పూలతోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు కొత్త మంగాపురం మల్లెతోట రైతు కుప్పాళ్ళ ముత్తయ్య నుంచి మల్లిసాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను బలహీన వర్గానికి చెందిన రైతుననీ,జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఒకటిన్నర ఎకరాలలో మల్లెతోట సాగును ప్రారంభించినట్లు తెలిపారు. మల్లె తోట పెంపకానికి గుంతలు తీయడం,మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం, నీరు పోయడం,ఎరువులు వేయడం దుక్కి దున్నడానికి అవసరమయ్యే పూర్తి ఖర్చులను ఉపాధి హామీ పథకం ద్వారా పొందడం సంతోషంగా ఉందని రైతు వ్యక్తంచేశారు.ఈ ప్రాంతం మల్లె సాగుకు ఎంతో అనుకూలమని మార్కెట్ సౌకర్యం కూడా ఉండడంతో తన ఆర్థిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుం దని తనలాంటి రైతులకు ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని రైతు ముత్తయ్య కలెక్టర్కి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లు, పూల తోటల సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించడం జరిగిందని, 40 ఎకరా లలో రైతులు మల్లె, గులాబి తోటల పెంపకాన్ని చేపట్టారని, మిగిలిన 1720 ఎకరాలలో మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దానిమ్మ, నేరేడు, ఆపిల్బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల జాతి మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరిగిందన్నారు.రైతులు వారికి అవసరమైన నాణ్యత గల పూలు, పండ్ల మొక్కలు, ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకునేందుకు ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కలు నాటడంతో పాటు మూడు సంవత్సరాల పాటు మొక్కల పెంపకం నిర్వహణకు అంతర పంటలు చేపట్టేందుకు అయ్యే పనులను జాతీయ ఉపాధి హామీ పని దినాలలో కేటాయించడం జరుగుతుందన్నారు. పండ్లు,పూల సాగు చేసేందుకు ముందు కు వచ్చే రైతులకు ఉపాధి హామీ ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా.సృజన వెల్లడించారు.మల్లె తోట సందర్శనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డిపివో యన్.వి. శివ ప్రసాద్ యదవ్, ఎంపిడివో పి.శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి,ఉపాధి హామీ పథకం ఏపిడి వెంకటేశ్వర రావు,ప్లాంటేషన్ మేనేజర్ కె. ఉషారాణి, ప్లాంటేషన్ సూపర్వైజర్ సాయిల కాంతయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎస్ వంశీ కృష్ణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దొండపాటి సుబ్బారావు రెండవ వర్ధంతి సందర్భంగా అనాధ పిల్లలకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,జూలై 31 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కొత్త రేమల్లె గ్రామంలో తన తండ్రి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీరంగం శ్రీనివాసరావు. తన తండ్రి దొండపాటి సుబ్బారావు బ్రతికి ఉన్నంత కాలం అభ్యుదయ భావాలతోను బలహీన వర్గాల కోసం పాటుపడ్డాడని పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడని తాను ఈ స్థితికి కారణం తన తండ్రి అని తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు రుణం ఈ జన్మలో తీర్చుకోలేనని దొండపాటి శ్రీరంగం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడాడు. తల్లి కమల కుమారి మాట్లాడుతూ దొండపాటి సుబ్బారావు తనకు భర్తగా లభించడం అదృష్టం అలాగే తన కుమారుడు శ్రీశ్రీ విగ్రహం పెట్టించి ఆయన గుర్తుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనాధ పిల్లలకు వికలాంగులకు 3600 మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి చలమల శెట్టి రమేష్ బాబు, రోడ్డు రవాణా సంస్థ మాజీ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, మాజీ జడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్, రేమల సర్పంచి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరరాజా లో అప్రెంటిస్ ఉద్యోగాలు

**తిరుపతి,జూలై 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ప్రోగ్రాం ద్వారా పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లో ఉత్తీర్ణత అయిన యువతి యువకులకు అమరరాజా గ్రూప్ తిరుపతి నందు మిషన్ ఆపరేటర్స్ మరియు అప్రెంటిస్ ఉద్యోగాల కొరకు ఆగస్టు 7వ తేదీన బుధవారం ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలుపుతూ జెసి శుభం బన్సల్ తో కలిసి సదరు పోస్టర్ ను విడుదల చేసారు.ఇందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10 పాస్/ఫెయిల్ లేదా ఇంటర్ పాస్ / ఫెయిల్ లేదా ఐటిఐ లో ఉత్తీర్ణత అయినవారు మరియు 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను అని తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం ఒక ప్రకటనలో తెలియజేశారు . మరిన్ని వివరాలకు 9177508279/ 9000024919 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరని ఆయన కోరారు.

# ఉపాధ్యాయుల పీ.ఎఫ్, సరెండర్ లీవ్ చెల్లింపులు సత్వరం మే ఇవ్వాలి

**● డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను...**



**విజయవాడ,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పీ.యాఫ్, పార్ట్ పేమెంట్లు, ఫైనల్ పేమెంట్లు, లోన్స్, సరెండర్ లీవ్, చెల్లింపు లలో విపరీతమైన జాప్యం జరుగుతు ఉందని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకుని సత్వరమే చెల్లింపులు జరపాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ కే మోహన్ రావు ని కలసి సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ డి. శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీత భత్యాలకు సంబంధించిన "నిధి యాప్" లో వారి వ్యక్తిగత వివరాలలో పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునే అవకాశం సంబంధిత డీ.డీ.వో,లకు కల్పించాలని సి.ఎఫ్ ఎం.ఎస్ వారికి నివేదించడం వల్ల విపరీతమైన జాప్యం కలుగుతుందని అన్నారు. నూతన జిల్లాలు ఏర్పడినప్పుడు(13 నుండి 26) పి.ఎఫ్, కార్యాలయాలు లేని జిల్లాల నుండి నెల వారి చెల్లింపులు జమ చేయడంలో జాప్యం జరిగిందని వాటిని వడ్డీ తో సహా చంద దారుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. దీని పై డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ మోహన్ రావు ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని సానుకూలంగా స్పందించారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు. జువ్వ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# ఏపీ ఎంపీఏ పెడన నియోజకవర్గంకన్వీనర్ గా ఊటుకూరు సుధీర్ కుమార్



**పెడన,జూలై 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పెడన నియోజకవర్గం కన్వీనర్ గా ఊటుకూరు సుధీర్ కుమార్ ఎంపికయ్యారు. బుధవారం సాయంత్రం యూనియన్ సభ్యులు స్థానిక మున్సిపల్ కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్వతంత్ర టీవీ ఛానల్లో పనిచేస్తున్న సుధీరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుధీర్ పేరును అసోసియేషన్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ ప్రతిపాదించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎందూరి సుబ్రహ్మణ్యం బలపరిచారు. మిగతా సభ్యులంతా తమ అంగీకారాన్ని తెలిపారు. అలాగే కో కన్వీనర్ గా సంకుల సురేష్ కార్యదర్శిగా తోకల సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా పృథ్వి కోటయ్య మరో సంయుక్త కార్యదర్శి కోశాధికారిగా గంజాల సురేష్ ఉప కోశాధికారిగా కారుపర్తి వినోద్ ఎంపికయ్యారు. ఎందూరి సుబ్రహ్మణ్యం కటికల ప్రసాద్ అద్దంకి శంకర్ యక్కల బసవ కడపాల నాగ ఈశ్వర్ తాతా విఠల్ కంచర్లపల్లి కృష్ణ ప్రసాద్ తదితరులు సభ్యులుగా ఎంపికయ్యారు.

# ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు



**తిరుపతి,జూలై 31 (వార్తాప్రభ) :** కారకంబాడి మార్గంలోని ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో "ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే " వేడుకలు ఎంతో ఘనంగా బుధవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జేఎన్టీయూఏ ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్ సుదర్శన్ రావు, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, కలికిరి జేఎన్టీఏయూ ఉప కులపతి ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వరరావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జేఎన్టీయూఏ ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్ సుదర్శన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశాక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిప్రాయపడ్డారు.పారిశ్రామిక రంగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం లో విద్యార్థులకు ఉన్న గౌరవం మరియు ప్రతిష్ఠ ఇంకెవరికి ఉండదు అని చెప్పారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఎల్లప్పుడు ఉపాధి , ఉద్యోగ ,స్కిల్ల్ ఓరియెంటెడ్ వృత్తి విద్యా కోర్స్ లను విద్యార్థులకు అందజేస్తూ , ఎప్పటికప్పుడు ఈ పోటీ ప్రపంచం లో మన భారత విద్యార్థుల కోసం నూతనం గా ఆలోచిస్తూ, లేటెస్ట్ టెక్నాలజీస్ కి అనుగుణంగా మార్పులు చేస్తూ ఎడ్యుకేషన్ సిస్టం ని అప్డేట్ చేస్తూ ముందుకు వెళ్తూ ఉందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ తమ విద్యార్థులు దేశ విదేశాలలో రాణించి ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అభిలషించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల వార్షిక నివేదికను సభకు వివరించారు.ఇటు జేఎన్టీఏయూ పరిధిలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టాప్ వంద కాలేజీల్లోకుడా చోటు దక్కించుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశాక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలోప్రత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిలషించారు. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా బీటెక్ పూర్తి చేసుకున్న 850 మంది విద్యార్థులకు బీటెక్ డిగ్రీ పట్టాలు మరియు ఏడ మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్య క్రమానికి వివిధ విభాగాధిపతులు , డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని తమ ఆనందాన్ని విద్యార్థులతో పంచుకుంటూ ఈ మొదటి గ్రాడ్యుయేషన్ డే ని ఉత్సహంగా జరుపుకున్నారు.

# డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య కేసు సిబిసిఐడి చేదిస్తుందన్న విశ్వాసం ఉంది

**● మండలి బుద్ధప్రసాద్ చొరవతోనే సిబిసిఐడి విచారణ.**
**● ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది. ● బుద్ధప్రసాద్ ను కలిసి అభినందనలు తెలిపిన డాక్టర్ కుటుంబం**



**అవనిగడ్డ,జూలై 31 (వార్తాప్రభ) :** డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య కేసు విచారణ సీబీసీఐడీకి అప్పగించటం ద్వారా ఇప్పటికైనా దోషులకు శిక్ష పడుతుందనే విశ్వాసం లభించిందని డాక్టర్ శ్రీహరి తనయుడు డాక్టర్ కోట ప్రవీణ్ అన్నారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును డాక్టర్ కోట శ్రీహరి కుమారుడు డాక్టర్ కోట ప్రవీణ్, సోదరుడు కోట శ్రీధర్ రావు, బావమరిది బచ్చు వెంకటనాథ్, కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాల పెద్దలు, డాక్టర్ కోట శ్రీహరి అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తన తండ్రి డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు విచారణ ముందుకు సాగకపోవటం ఆవేదన కలిగించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డీజీపీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకొనివెళ్లి సీబీసీఐడీ విచారణకు కృషి చేయటంతో ఈ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. విచారణ వేగవంతంగా చేసి దోషులకు సరైన శిక్ష పడేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కోట రాంబాబు, జనసేన సీనియర్ నాయకులు చన్నగిరి సత్యనారాయణ, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, నాయకులు పూతబోయిన సీతా రత్న సాయిబాబు, పూతబోయిన కరుణ కుమార్, చందన నరసింహారావు బచ్చు శ్రీహరి, లంకే యుగంధర్, కాగిత రామారావు, తోట రాం ప్రసాద్, కూరాకు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా అర్హత నేషనల్ వొకేషనల్

**● జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి**




**ఎమ్మిగనూరు,జూలై 31 (వార్తాప్రభ) :** ఎమ్మినూరు పట్టణంలో ఉన్నటువంటి నేషనల్ వొకేషనల్ జూనియర్ కళాశాల ను సీజ్ చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి కి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేఖర్ నాయుడుమాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఆదోని బైపాస్ రోడ్ నందు ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో నేషనల్ వొకేషనల్ కళాశాలను ప్రభుత్వ అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తూ అక్రమ అడ్మిషన్లు చేర్చుకొని ధనార్జనే ధ్యేయంగా కళాశాల యాజమాన్యం ఒక్కో విద్యార్థి దగ్గర 30 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు సంబంధించిన ల్యాబ్స్ లెక్చరర్స్ , కనీస సౌకర్యాలు కేటాయించకుండా నాణ్యత లేని విద్యను అందిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అదేవిధంగా అడ్మిషన్ సమయంలో విద్యార్థులను మభ్యపెడుతూ మా కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయని అంగట్లో సరుకు లాగా కళాశాల యాజమాన్యం చెప్పుకుంటూ మోసం చేస్తున్నారని ఇటువంటి కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మంజు, గణేష్ ,పవన్, మహానంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించండి

● మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది
● పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సరించాం ● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





**మైలవరం,జూలై 31 (వార్తాప్రభ) :** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన వెల్లడించారు. బుధవారం కలెక్టర్ సృజన మైలవరం మండలంలోని పుల్లూరు గ్రామ శివారు చిలుకూరివారి గూడెం శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికం గా తనిఖీ చేశారు.పాఠశాలలో బోధన ప్రణాళిక నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా? అనే విషయాలపై ఆరా తీశారు. ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థు లకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. విద్యార్థులకు టీచింగ్ ప్లాన్ ప్రకారం తరగతులు నిర్వహించడంతో పాటు భవిష్యత్తులో కెరీర్ పరంగా ఉన్నతంగా ఎదిగేందుకు అవసరమైన సహపాఠ్య కార్యక్రమాలపైనా దృష్టిసారించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ప్రతిరోజూ తరగతులకు హాజరయ్యేలా చూసి నిర్దేశ బోధన ప్రణాళికకు అనుగుణంగా విద్యా నైపుణ్యాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్ కెరీర్ పరంగా ఉన్న అవకాశాలు,వాటిని అందుకునేం దుకు అనుసరించాల్సిన మార్గాలపైనా విద్యార్థులకు వివరించాలన్నారు.కిచెన్ గార్డెన్ అభివృద్ధిపైనా దృష్టిసారించాల కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణం గా పాఠశాలల్లో ఇంకా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషిచేయ నున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డిపిఓ యస్.వి. శివ ప్రసాద్ యదవ్, ఎంపిడివో పి.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి -2 ఎల్. బాలు, గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి,ఉపాధి హామీ పథకం ఏపిడి వెంకటేశ్వర రావు,ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి, ప్లాంటేషన్ సూపర్వైజర్ సాయిల కాంతయ్య, ఐసీఐడీ మైలవరం ప్రాజెక్టు సూపర్వైజర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నారాయణరావు,ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోండి

● జీవితంలో ఎదగాలంటే కంఫర్ట్ జోన్ వదలాలి ● చిరుద్యోగం నుంచి పారిశ్రామికవేత్తలు గా ఎదిగినవారే ఆదర్శం ● జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగ అవకాశాలు ● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన






**గొల్లపూడి,జూలై 31 (వార్తాప్రభ) :** యువత ఉద్యోగ అవకాశాల ను అందిపుచ్చుకుని జీవితంలో ఎదగా లని, చిన్నచిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన ఎస్కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెంట్ కెఎల్ గ్రూప్ వారి సౌజన్యంతో అమెజాన్ సంస్థలో ఉద్యోగాల భర్తీ కి బుధవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిరుద్యోగం నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినవారిని ఆదర్శంగా తీసుకోవాలని నిరుద్యోగ యువతకు సూచించారు.నిరుద్యోగ యువతకు ఎదురయ్యే ఉద్యోగ అవకా శాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితం లో స్థిరపడగలుగుతారన్నారు.యువత నివాసానికి సమీపంలోనే ఉద్యోగాలు పొందలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధ్యైర్యాన్ని పెంచుకో వాలన్నారు.జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్‌ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. కష్టాల నుంచే సుఖాలు పొందే అవకాశం ఉంటుందన్నారు.చిన్న చిన్న ఇబ్బందు లను అదిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నా రు.జీవితంలో సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. కెఎల్ గ్రూప్ అమెజాన్ సంస్థ ప్రతినిధి రమణ మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో కార్యకలాపాలు, వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నా రన్నారు.నెల్లూరు సమీపంలో తడ వద్ద తమ సంస్థ నందు ఉద్యోగ అవకాశలను కల్పించాలని ఆలోచన ఉందని ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ కోరిక మేరకు గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు.తమ సంస్థలో అసోసియేట్ ఉద్యోగానికి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు.ఇంగ్లీష్ భాషను చదివి అర్థం చేసుకునే పదవ తరగతి ఇంటర్, డిగ్రీ చదువు కున్న వారిని ఎంపిక చేస్తామన్నారు.ఎంపికై ఉద్యోగంలో చేరిన వారికి కంపెనీ సమీపంలో హాస్టల్ నందు నామమాత్ర పు రుసుముతో వసతి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.హాస్టల్ నుంచి సంస్థ కార్యలయం వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాలు ఉంటాయని అదనపు పని దినానికి రోజుకు 1275 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు.రోజుకు రెండు షిఫ్టులు ఉంటాయని ఏదో ఒక షిఫ్టులో పని చేయవలసి ఉంటుందన్నారు. ఎంపికైన గిరిజన యువత పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడిరగ్ , అన్‌లోడిరగ్ వంటి పనులను నిర్వహించవలసి ఉంటుందని ఇందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు.

**జాబ్ మేళాలో 52 మందిని ఎంపిక:** జాబ్ మేళాకు 66 మంది నిరుద్యోగ గిరిజన యువత హాజరు కాగా అర్హత కలిగిన 52 మందిని ఎంపిక చేయడం జరిగిందని నిర్వాహకురాలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీత తెలిపారు. జాబ్ మేళాలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస రావు,జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నా రు.

# పదవీ స్వీకరణ మహోత్సవం..

● విద్యావికాస్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ నిష్ణాత్ కు పట్టణ ప్రముఖుల అభినందనలు..




**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక విద్యావికాస్ విద్యాసంస్థ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు కుమారుడు సి.ఎ కొమ్మినేని నిష్ణాత్ తన ఉన్నత విద్య ఛార్టర్డ్ అకౌంటెన్సీ ను పూర్తిచేసుకుని విద్యావికాస్ విద్యాసంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పదవిని స్వీకరించారు. ఈ పదవీ స్వీకరణ కార్యక్రమం లో విద్యావికాస్ డైరెక్టర్స్ ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు లు మరియు శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ అధినేత యస్.వి. రమణ, వికాస్ రెయిన్బో స్కూల్ ప్రిన్సిపాల్ పి. రామచంద్ర శేఖర్, నందివాడ ప్రముఖులు యమ్. కృష్ణారెడ్డి, జొన్నపాడు ప్రముఖులు జి. పుల్లారెడ్డి అలాగే విద్యావికాస్ ప్రైమరీ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, బ్లూమ్స్ ఇన్ ఛార్జ్ ఉమాదేవి, ఆఫీస్ ఇన్ఛార్జ్ విజయలక్ష్మి, విద్యావికాస్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని డైరెక్టర్ సి.ఎ కొమ్మినేని నిష్ణాత్ కు స్వాగతం పలికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. సి.ఎ కొమ్మినేని నిష్ణాత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తన మాతృసంస్థ విద్యావికాస్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పదవి పొందటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన పెదనాన్న, తండ్రి వలె అహర్నిశలూ తన ఛార్టర్డ్ అకౌంటెంట్ వృత్తితో పాటు విద్యావికాస్ పదవీ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తిస్తానని అన్నారు. విద్యావికాస్ నూతన డైరెక్టర్, చిన్నారులు మరియు తల్లిదండ్రుల పరిచయ కార్యక్రమంలో గుడ్లవల్లేరు జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ యన్. కృష్ణారావు, లయన్స్ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.పి.సి. ప్రసాద్, గుడివాడ డివిజన్ రిటైర్డ్ డి.వై.ఈఓ జి. వెంకటేశ్వరరావు, చిన్నారుల తల్లిదండ్రులు సి.ఎ నిష్ణాత్ కు అభినందనలు తెలియజేసారు.

# నిబద్ధతకు నిలువుటద్దం "కొత్త మురళీకృష్ణారావు" గుడివాడ పట్టణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక..



**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** గత అయిదు దశాబ్దాలుగా రేషన్ డీలరుగా నిబద్ధతతో సేవలు అందిస్తున్న కొత్త మురళీకృష్ణారావు రేషన్ డీలర్స్ అసోసియేషన్ పట్టణాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామం.. స్థానిక డీలర్ల అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి సుదీర్ఘకాలంగా ఆయన పనిచేస్తున్నారు. గతంలో రెండు సార్లు అసోసియేషన్ కార్యదర్శిగాను, రెండు సార్లు అధ్యక్షునిగాను, బాధ్యతలు నిర్వహించి మరోసారి కీలకంగా పదవి చేపట్టారు. అంతే గాకుండా జిల్లా స్థాయిలోను రాష్ట్ర స్థాయిలోను గురుతర బాధ్యతలు నిర్వర్తించారు. రేషన్ డీలర్ల చరిత్రలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాలలో ఇప్పటికీ కొనసాగుతున్న మురళీకృష్ణ వంటి వ్యక్తులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను కంచుకాగడా వేసినా కనిపించరు. రేషన్ డీలరుగానే కాకుండా అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి ఆ పార్టీ అభివృద్ధికి నాలుగు దశాబ్దాలుగా అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారిగాను సమర్థవంతమైన సేవలు అందించారు. మున్సిపాల్టీలో టిడిపి ఫ్లోర్ లీడర్‌గా సత్తా చాటారు. అలాగే మార్కెట్ యార్డ్ డైరెక్టరు గాను సేవలు అందించారు. నిండకుండ తొణకదు అన్న చందంగా మురళీకృష్ణారావు మౌనమే అభరణంగా ముందుకు వెళ్తున్నారు. తక్కువగా మాట్లాడటం ఎక్కువగా పనిచేయడం ఆయన నైజం. టిడిపి నాయకత్వానికి వీర విధేయుడు. ఎటువంటి ప్రలోభాలకు లొంగక ఈనాటికి రామన్న ఆశయ సాధన కోసం చంద్రబాబు నాయకత్వాన టిడిపి జెండాను భుజాన వేసుకుని తన ప్రస్థానం కొనసాగితున్నారు మురళీకృష్ణ..

# టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యం లో నిరసన ధర్నా




**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** టిడ్కో కాలనీ కొని వై.ఎస్.ఆర్. బొమ్మ ఎదురు సందులో గల బి బ్లాక్స్ వద్ద టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్వర్యం లో జరిగిన ధర్నా లో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.. నిరుద్యోగలకు ఉపాధి చూపించే విదంగా లేదని రైతులను ఆదుకునే విధంగా లేదని, మహిళలకు ఆర్థిక సాధికారత అన్నారు ఆహార సబ్సిడీ తగించారని, ఉపాధి హామీ నిధులు కోత పెట్టారని, పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ఊసే లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ ఉపాధ్యక్షులు రాణిమేకల శివరాం ప్రసాద్, కమిటీ సభ్యులు వంకినేని రంగారావు, బక్క నాగేశ్వరరావు, షరీఫ్ దుర్గారావు షైక్ సుబాని దాసరి వెంకటేశ్వరరావు, ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి మూడెడ్ల చినమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# డి.జి.ఆర్. ఫర్నిచర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు,జూలై 31 (వార్తాప్రభ) :** గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు హైవేలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా పట్టణానికి చెందిన టిడిపి నాయకులు వేములపాటి చంటి నూతనంగా ఏర్పాటు చేసిన "డి .జి.ఆర్. ఫర్నిచర్స్" ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్స్ ను పరిశీలించి వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజన గోపాలునికి ఎన్నారై గిరి భరోసా




**విస్సన్నపేట,జూలై 31 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ గెలుపు రథసారథిగా అన్నీ తానే అయి కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ విస్సన్నపేట మండలంలో అత్యధిక మెజార్టీని సాధించేందుకు కారణభూతుడైన ఎన్ ఆర్ ఐ గిరి గొడుగు నీడలో ఆజన్మాంతం నడుస్తానని రుణం తీర్చుకుంటానని గిరిజన యువకుడు గోపాల్ పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఇటీవల మానసిక ఒత్తిడికి లోనై తన జీవితం ఏమైపోతుందో అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతున్న తరుణంలో సప్తగిరుల వాసుడు శ్రీనివాసుడు ఆపదమొక్కులవాడై ప్రపంచవ్యాప్తంగా అందరికీ వరాలిస్తుంటే స్థానిక మండల వాసులకు నేనున్నానని భరోసా ఇస్తూ ఎన్ఆర్ఐ గిరి వాసుడు కులమత రాజకీయాలకతీతంగా గిరిజనుడైన తనకు ఒక్క మాట సహాయంతో పునర్ జన్మని ఇచ్చారని చెప్పడం జరిగింది. ఎన్నికల ముందు ఎంతప్రేమ ఆప్యాయత అనురాగాలను పంచుతూ మాట్లాడేవారో అదేవిధంగా టిడిపి పార్టీ విజయదుందుభి మోగించి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అంతకుమించి తగ్గేదేలే అన్నచందంగా ఆప్యాయత ప్రేమ అనురాగాలను పంచుతూ మాట్లాడటం నిగర్విగా ఉండటం ఆయనకే చెల్లిందని సర్వత్ర అనుకోవటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు

# వాసవి క్లబ్ ఆఫ్ కపుల్స్ వారి ఆధ్వర్యంలో ఐదవ నేత్రదానం కార్యక్రమం



**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ కపుల్స్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఐదవ నేత్రదాన కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. స్థానిక రెండవ వార్డు వాస్తవ్యులు వరద బసవ కోటయ్య (65 సంవత్సరములు) ఆకాల మృతి చెందినారు. వారికి నేత్రదానం మీద అవగాహన కలిగి ఉండడం తో వారి భార్య బుల్లెమ్మ, కుమారులు సుబ్రహ్మణ్యం, పాండురంగారావు, శివప్రసాద్ లు.. దోసపాటి హరిప్రసాద్ కి తెలియపరచారు. ఈ క్రమంలో వారు నేత్రదానాలు కమిటీ ఛైర్మన్ మోహన్ బాబు కి తెలియపరిస్తే వారు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి తెలియజేసినారు. వారు ఐ టెక్నిషియన్ మహేష్ విచ్చేసి కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు నీలిశెట్టి శ్రీనివాసరావు, నేత్రదానాల కమిటీ ఛైర్మన్ గాదె మోహన్ బాబు, కంతేటి హరినాథ్, బచ్చు మురళీ లు విచ్చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# హ్యాండ్ వాష్‌పై అవగాహన సదస్సు



**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం గ్రామాలయ, సర్ఫ్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ రెవిన్యూ డివిజన్లోని ఐదు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లోని ఎన్.ఎస్ ఉపాధ్యాయులకు డెటాల్ స్వస్త్ ఇండియా పేరుతో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని.. విద్యార్థులకు హ్యాండ్ వాష్‌పై అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బాలాజీ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నళిని, ఇంటర్నేషనల్ ఖో -ఖో రిఫరీ మడక ప్రసాద్, పాఠశాల హెచ్.ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ సర్వే ను సక్రమంగా నిర్వహించండి-ఆర్.వీరకుమరన్

● జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని
● సందర్శించిన కేంద్ర లెప్రసీ సెంట్రల్ టీమ్




**జి.కొండూరు,జూలై 31 (వార్తాప్రభ) :** లెప్రసీ సర్వే ను సక్రమంగా నిర్వహించాలని కేంద్ర లెప్రసీ టీమ్ డైరెక్టర్ ఆర్.వీరకుమరన్ వెల్లడించారు. కుష్టు వ్యాధి బాధితులను గుర్తించేందు కు 2024 జులై 18 నుంచి ఆగష్టు 2 వ తేదీ వరకు జరుగుతున్న సర్వేని పరిశీలించేందుకు లెప్రసీ సెంట్రల్ టీమ్ డైరెక్టర్ డాక్టర్ వీరకుమరన్, సెంట్రల్ లెప్రసీ స్పెషలిస్ట్ డాక్టర్ కె.కుమరన్ బృందం జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా సర్వే టీమ్ డైరెక్టర్ వీరకుమరన్ స్థానిక వైద్యాధికారుల నుంచి లెప్రసీ సర్వే వివరాలు సేకరించా రు.సర్వే కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.12 రోజులుగా సర్వే జరుగుతుందని ఈ సర్వేలో కుష్టు వ్యాధి కేసులు ఒక్కటి కూడా నమోదు కాలేదని కేంద్ర బృందానికి పి హెచ్ సి వైద్యాధికారిణి ప్రసన్నరాణి వివరించా రు.మిగిలిన రెండు రోజులు సర్వే కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని ఆమె కేంద్ర బృందానికి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్, అడిషనల్ డీఎం అండ్ హెచ్, జిల్లా లెప్రసీ, అధికారి డాక్టర్ ఉషారాణి,స్థానిక వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




బుధవారం ఎల్‌సి ఆఫ్ ప్రగతి వారీ అధ్వర్యం లో కెటిఆర్ ఉమెన్స్ కాలేజీ స్టూడెంట్స్ 60 మందికి హిమోగ్లోబిన్ పరీక్ష లు నిర్వహించటం జరిగింది. డా॥ వ గురురాజు హెూమియోపతి మెడికల్ కాలేజీ వారు ఈ పరీక్షలు నిర్వహించి.. స్టూడెంట్స్ కి తగు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నె నవీన్, ఆర్‌సి. యు. రాంబాబు, సర్వీస్ ఛైర్ పర్సన్ మల్లంపల్లి వెంకట్ రావు, ఎం. వీర శేఖర్, పామర్తి కేశవరావు, మరియు రాజు, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

–గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :

# రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి




**గిద్దలూరు,జూలై 31 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని భూపాల్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన రిలయన్స్ మార్ట్ ను పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన మాతృమూర్తి భాగ్య లక్ష్మమ్మ బుధవారం ప్రారంభించారు. రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించేందుకు వచ్చిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డికి భాగ్యలక్ష్మమ్మకు రిలయన్స్ మార్ట్ నిర్వహకులు ఘన స్వాగతం పలుకుతూ ఆయనను సన్మానించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి రిలయన్స్ మార్ట్ ను ప్రవీణ్ కుమార్ రెడ్డి,భాగ్యలక్ష్మమ్మ ప్రారంభించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188